# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 7 ఏప్రిల్ 2024

సంపుటి: 14, సంచిక: 03, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


### రామ మందిరంతో...
## దేశ ప్రజల్లో ఆనందం
### అజ్మీర్ సభలో ప్రధాని మోడీ



**జయపుర ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** నవ భారత నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజస్థాన్ అజ్మీర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అజ్మీర్‌లో పర్యటించారు. ప్రధాని –మిగతా 2వ పేజీలో

### రాజ్యాంగాన్ని మార్చేందుకు
## మోడీ కుట్రలు
### జైపూర్ ఎన్నికల ప్రచారంలో సోనియా



02



# నమో అంటే... నమ్మించి...
# మోసం చేయడం

### కెసిఆర్ తీరు మారక పోతే ముడ్డి మీద చెడ్డి ఇప్పిపిస్తా : రేవంత్

మోడీకి ఓటెందుకు వేయాలి...
రైతులను కాల్చి చంపినందుకా

ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసినందుకా

బిఆర్ఎస్‌ను తొక్కినట్లే బిజెపిని తొక్కుతాం

కెసిఆర్ బిడ్డ, అల్లుడు, కొడుకు కోసం
చర్లపల్లి జైలులో డబుల్ ఇల్లు కట్టిస్తా

కెసిఆర్ కుటుంబానికి చిప్పకూడు ఖాయం

కార్యకర్తల చెమట చిందించడం వల్లే ఇందిరమ్మ రాజ్యం

తుక్కుగూడ సభలో ముఖ్యమంత్రి రేవంత్ ఫైర్

**హైదరాబాద్ ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కార్యకర్తల చెమట చిందించడం వల్ల తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిరదని గుర్తుచేశారు. బిఆర్ఎస్‌ను తొక్కినట్లే బిజెపిని కూడా తొక్కాలన్నారు. పదేళ్లుగా ప్రధాని పదవిలో ఉన్న మోడీ. మరోమారు ఎందుకు ప్రధాని కావాలని అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వనందుకా రైతులపై కాల్పులు జరిపినందుకా అంటూ విమర్శలు గుప్పించారు. తుక్కుగూడలో జరిగిన జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గోదావరి, కృష్ణా నది పోటెత్తి సునావిరీ సృష్టిస్తే ఎలా ఉంటుందో తుక్కుగుడ అలా కనిపిస్తోందని కార్యకర్తలను రేవంత్ రెడ్డి –మిగతా 2వ పేజీలో



## ప్రతి మహిళకు... లక్ష నగదు



మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని ఆకాంక్ష

కార్పొరేట్ కంపెనీలకు లక్షలకోట్లు మాఫీ

రైతులకు మాత్రం మొండిచేయి చూపిన మోడీ

స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు

దేశంలో ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం

తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ

*హైదరాబాద్ ఏప్రిల్ 6(నిఘా న్యూస్):* నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు –మిగతా 2వ పేజీలో

### కాంగ్రెస్‌లోకి...25 మంది
## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు
### కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ

ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా..!

బిఆర్ఎస్‌లో ఇక ఎవరూ మిగలరు

ఆ పార్టీ ఖేల్ ఖతం అన్న ఉత్తమ్



*హైదరాబాద్ ఏప్రిల్ 6(నిఘా న్యూస్):* తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడిరచారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిరదన్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ విరీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పదరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో –మిగతా 2వ పేజీలో

### రైతు సమస్యలపై
## బిఆర్ఎస్ సమర భేరీ
కెసిఆర్ పిలుపుతో జిల్లాల్లో దీక్షలు

02





## ములుగులో ఎన్‌కౌంటర్...
### ముగ్గురు మావోయిస్టుల హతం

*ములుగు ఏప్రిల్ 6(నిఘా న్యూస్)* వెంకటాపురం కర్రెగుట్ట వద్ద భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. అనంతరం ఘటనా స్థలం నుంచి తుపాకులు, ఇతర పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ మావోయిస్టు –మిగతా 2వ పేజీలో

### పార్లమెంట్ పరిధిలోకి
## ఇడి, సిబిఐ
### సిపిఐ మేనిఫెస్టో విడుదల చేసిన రాజా



**న్యూఢిల్లీ ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను సీపీఐ విడుదల చేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా శనివారంనాడిక్కడ ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను పార్లమెంటు పరిధిలోకి తెస్తామని హామీ ఇచ్చింది. తద్వారా వారి దర్యాప్తులో నిష్పాక్షికతకు అవకాశం కల్పించడం, అనవసర జోక్యాన్ని నివారించడం జరుగుతుందని తెలిపింది. ప్రజల –మిగతా 2వ పేజీలో



### ఓ తల్లి ఔదార్యం...
02

### తల్లి కాంగ్రెస్ పిల్ల కాంగ్రెస్‌ను
## పంచి ఇచ్చిన తల్లి
### రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపితో పొత్తులు
పల్నాడు జగనళం సభలో బాబు

### తెలంగాణలో కాంగ్రెస్
## పతనం ప్రారంభం
### బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం
బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో కిషన్ రెడ్డి



**హైదరాబాద్ ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లతో కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో జెండా ఎగురవేసి మాట్లాడారు. రాష్ట్రంలో భారాస రోజు రోజుకు కనుమరుగవుతోందన్నారు. హామీలను –మిగతా 2వ పేజీలో



### ఐదేళ్ల తరవాత...
## వడ్డీతో సహా చెల్లిస్తాం
### జహిరాబాద్ సన్నాహక సభలో హరీష్ రావు

**సంగారెడ్డి ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే మంత్రులకు నిద్ర పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. జహీరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ –మిగతా 2వ పేజీలో

## షర్మిల పెయిడ్ ఆర్టిస్ట్
### జనసేన, బిజెపిల్లోనూ బాబు మనుషులకే టిక్కెట్లు



చంద్రబాబు కోసం పనిచేస్తున్న పురంధేశ్వరి

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

*అమరావతి ఏప్రిల్ 6(నిఘా న్యూస్):* పీసీసీ చీఫ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పెయిడ్ ఆర్టిస్టుగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అభివర్ణించారు. తాడేపల్లిలోని వైసీపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ కడప లోక్‌సభ బరిలోకి దిగిన షర్మిల తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డనని, వైఎస్ అవినాష్ రెడ్డి –మిగతా 2వ పేజీలో

## ఎన్నికల్లో అస్థిరతకు చైనా కుట్రలు




### మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన

*న్యూ ఢిల్లీ ఏప్రిల్ 6(నిఘా న్యూస్):* భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల ప్రక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది. ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదాపు –మిగతా 2వ పేజీలో

## రామ మందిరంతో... దేశ ప్రజల్లో ఆనందం

(మొదటి పేజీ తరువాయి)

రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం రోడ్లపైకి వచ్చారు. ప్రధాని మోదీకి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు అయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన రామమందిర నిర్మాణాన్ని తాము నిర్మించామన్నారు. ఈ నిర్మాణంతో వీరీరందరూ ఆనందంగా ఉన్నారా లేదా అని ప్రజలను అడిగారు ప్రధాని మోదీ. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. నిర్మాణం పక్కన పెడితే ప్రాణప్రతిష్ఠ రోజు హాజరు కాలేదన్నారు. ఈ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వల్ల వీరి మనసుకు శాంతి చేకూరిందా లేదా అని అడిగారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు హాజరైతే వారిని దూరం పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇది శాంతి చూకూరుస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో శ్రీరామ చంద్ర ప్రభువును అనాదిగా పూజిస్తూ వస్తున్నామని, ఎవరైనా ఇతరులు పలకరిస్తే కూడా రాం రాం అని వినయంగా సమాధానం ఇస్తామని చెప్పుకొచ్చారు. అలాంటిది కాంగ్రెస్ రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కాకపోవడంపై చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ వల్ల అభివృద్ధి మొత్తం వెనుకకు వెళ్లిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నడూ పేదల, అట్టడుగువర్గాల శ్రేయస్సు గురించి యువకుల గురించి ఆలోచించలేదన్నారు. 100 ఏళ్ల భారతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రధాని పదవిని పౌరులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు మోడీ కుట్రలు

### జైపూర్ ఎన్నికల ప్రచారంలో సోనియా

**జైపూర్ ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నిప్పులు చెరిగారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరి స్తున్నారని, ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిరదని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు. డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్, జార్కండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోకు 'న్యాయ్ పాత్ర' అనే పేరు పెట్టిందని, ఇది ఎంతమాత్రం ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రకటనల జాబితా ఎంతమాత్రం కాదని, న్యాయం కావాలని కోరుకుంటున్న దేశప్రజల వాణి అని అన్నారు.

## కాంగ్రెస్ లోకి ... 25 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

(మొదటి పేజీ తరువాయి)

నువ్వొక్కడివే మేధావివా అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఏడ పన్నావ్ అని ప్రశ్నించారు. మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఇక ఈ 39 మందిలో ఒకరు మరణించగా మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే ఇక కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టేనని ఉత్తమ్ మాటలను బట్టి అర్థం అవుతోంది.

## ములుగులో ఎన్‌కౌంటర్...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుకే అనుమానిత ప్రాంతల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. వరంగల్‌కు సవిరీపంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి చెందారు. వరంగల్‌కు ఆరు కిలోవిరీటర్ల దూరంలో కరిగుట్టలు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఒకే ఏకే 47, ఒక ఎల్ఎంజీ ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ సరిహద్దుల్లో నిఘా పెరిగింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వచ్చే పోయే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో తరచూ కాల్పుల ఘటనలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలకు మావోయిస్టులు ప్లాన్ చేశారన్న అనుమానంతో తనిఖీలు సాగుతున్నాయి. రిక్రూట్‌మెంట్‌లు కూడా భారీగా జరుగుతున్నాయన్న సందేహాలు పోలీసుల్లో ఉన్నాయి

## షర్మిల పెయిడ్ ఆర్టిస్ట్

(మొదటి పేజీ తరువాయి)

వివేకాను చంపిన వ్యక్తి అని, ఎవరికి ఓటు వేయాలో ఆలోచించాలని ప్రజల్ని కోరుతున్నారు. హంతకుల ప్రభుత్వం పోవాలంటే సీఎం జగన్ ను ఓడిరచాలని పిలుపునిస్తున్నారు. ఈ అంశంపై సజ్జల రామకృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు.షర్మిల ఇవ్వాల్సిన సంజాయిషీలు చాలా ఉన్నాయన్నారు. తెలంగాణ నుంచి హఠాత్తుగా షర్మిల ఎందుకు మాయం అయ్యారని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఏపీ వచ్చి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారని వాటిని ఎవరిచ్చారన్నారు. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో కొట్లాడుతానని తెలంగాణలో పార్టీ పెట్టారని, ఇప్పుడు పెయిడ్ ఆర్టిస్ట్‌లాగా మాట్లాడుతున్నారని మండపడ్డారు. వివేకా హత్య కేసు గురించి నాలుగేళ్లుగా మాట్లాడని ఆమె ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారన్నారు. మరో నెలలో ప్రజాకోర్టులో ఇదంతా తేలుతుందన్నారు. విరీడియా సమావేశంలో చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. జనసేన, బీజేపీలో ఉన్నవాళ్లకు నిరాశే కలిగిందని, చంద్రబాబు ఎవరికి అనుకుంటే వాళ్లకు సీట్లు ఇచ్చేలా చేశారన్నారు. తన మనుషులకే టికెట్లు ఇప్పించుకున్నారు. బీజేపీలో కూడా బాబు చెప్పినట్లే సీట్లు ఖరారు అయ్యాయన్నారు. అయినా 2019 ఎన్నికలంటే టీడీపీ ఘోరంగా ఓడి పోబోతోందన్నారు. 2019లో అధికారంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబు తీరు ఎలా ఉందో అందరికీ తెలుసు. ఆయన పాలనను ప్రజలు మరిచిపోలేదు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీఈవో విరీదకు దూకుడుగా వెళ్లారు. దబాయించి మాట్లాడారన్నారు. చంద్రబాబు కక్షతో వలంటీర్ వ్యవస్థపై విష ప్రచారం చేసింది. ఇప్పుడు ఎన్నికల ముందు ఆ వ్యవస్థను దూరం చేసింది. తన ఏజెంట్ నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించారు.వృద్ధులకు, దివ్యాంగులకు ఫించన్లు, పథకాలు అందకుండా కుట్ర చేస్తోంది. వలంటీర్ వ్యవస్థ వల్ల రెండ్రోజుల్లో ఫించన్ల పంపిణీ పూర్తయ్యేది. కానీ, ఇప్పుడది ఆలస్యం అయ్యింది. దీంతో పెన్షనర్లలోనూ ఆందోళన వ్యక్తం అయ్యింది. 2014–19 పాలన ఎక్కడ పునరావృతం అవుతుందో అని ఆలోచన చేశారు. రావణుడిలా చంద్రబాబు మారు వేషంలో ఓటర్ల దగ్గరకు వస్తున్నారు. బాబు సాధువు రూపంలో వచ్చి నమ్మించే యత్నం చేశారు. ఏపీ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ వ్యవస్థ పారదర్శకంగా పని చేస్తోంది. కోవిడ్ సమయంలోనూ సీఎం జగన్ ఒక్క పథకం కూడా ఆపకుండా అందించారు. సచివాలయ ఉద్యోగులు లక్షా పాతిక వేల మంది ఉన్నారని చంద్రబాబే స్వయంగా ఒప్పుకున్నారని అన్నారు.

# నమో అంటే... నమ్మించి... మోసం చేయడం

(మొదటి పేజీ తరువాయి)



ఉత్తేజ పరిచారు. తమపై గుజరాత్ ఆధిపత్యం నడవదని తేల్చిచెప్పారు. ఉద్యోగాల పేరుతో బీజేపీ మోసం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతులను చంపినందుకు బీజేపీకి ఓటేయాలా మతాల మధ్య చిచ్చు పెట్టినందుకు వేయాలా అని రేవంత్ అడిగారు. ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య చిచ్చు పెట్టి మరోసారి అధికారంలోకి వద్దామని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. హైదారాబాద్‌లో వరదలు వస్తే ప్రధాని మోదీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. మోదీకి తెలంగాణ అంటే చిన్న చూపు అని వివరించారు. నమో అంటే కొత్త అర్థం చెప్పారు. నమ్మితే మోసం పోవడం ఖాయం అన్నారు. బీజేపీని బొంద పెట్టే వరకు నిద్రపోవద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఎలా ఓడిరచారో బీజేపీని అలాగే ఓడిరచాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని, జూన్ 9న ఢిల్లీలో మువ్వన్నెల జెండా ఎగరాలని అన్నారు. బీజేపీని ఓడిరచేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, వారి కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో వందేళ్ల విధ్వంసం సృష్టించారు. వారు ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటాం అని కేసీఆర్ అనుకుంటున్నారు. అలా ఊరు కోవడానికి నేను జానారెడ్డిని కాదు,రేవంత్ రెడ్డిని. ఎలా పడితే అలా మాట్లాడితే కేసీఆర్ ను జైల్లో పెడతాం. ఆయనకు చెర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపించడం ఖాయం. నువ్వు పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టివ్వలేదు. నేను మాత్రం నీకు తప్పకుండా చెర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తా. ఆయన కాలు విరిగింది. కూతురు జైలుకెళ్లారని జాలి చూపించాం అన్నారు.

బిడ్డ, కొడుకు, అల్లుడు, ఆయన అందరూ కలిసి ఉండేలా ఇల్లు కట్టిస్తానని అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని కేసీఆర్‌కు రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. కరీంనగర్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి భాష ఇలాగే ఉంటుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే కేసీఆర్ బయట తిరగలేరని తీవ్రంగా హెచ్చరించారు. కేసీఆర్‌కి కష్టం

వచ్చిందని మానవత్వంతో మౌనంగా ఉన్నామన్నారు. ఢల్లీ నుంచి రాష్ట్రానికి నిధులు కావాలంటే రాష్ట్రంలో 14 మంది ఎంపీలను గెలిపించాలని రేవంత్ పేర్కొన్నారు. తమ పాలన నచ్చితే పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాల్లో గెలిపించాలని కోరారు. తమ పాలన నచ్చకపోతే ఆలోచించాలని చెప్పారు. రాహుల్ గాంధీని దేశానికి ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. గంట గంటకు డ్రెస్ మార్చి, చెప్పిన అబద్ధం చెప్పకుండా ఉండే మోదీ ప్రధాని కావాలా అని ప్రశ్నించారు. రానున్నవి ఎన్నికలు కావు పోరాటమని చెప్పారు. మోదీ కుటుంబానికి, గాంధీ కుటుంబానికి జరుగుతున్న పోరాటం ఇదని అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ, ఎలక్షన్ కమిషన్ మోదీ కుటుంబమని చెప్పారు. ప్రాణ త్యాగం చేసిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పదవి త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తమ కుటుంబమని చెప్పారు. రాహుల్ గాంధీతో తెలంగాణ కలిసి నడుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భారాసను తుక్కుతుక్కుగా ఎలా ఓడిరచామో కేంద్రంలో భాజపానూ అలాగే ఓడిరచాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని కోరారు. గుజరాత్ మోడల్‌పై 'వైబ్రెంట్ తెలంగాణ' ఆధిపత్యం చూపిస్తోంది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదేళ్లలో మోదీ 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఏడు లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా డిల్లీలో రైతులు 17 నెలలు పోరాడారు. ఈ క్రమంలో 750 మంది చనిపోయారు. బాధిత కుటుంబాలను మోదీ పరామర్శించలేదు. జాతీయ ఎన్నికల మ్యానిఫెస్టోను తెలంగాణ నుంచి రాహుల్ గాంధీ విడుదల చేయడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ అన్నారు. తుక్కుగూడ నుంచి జాతికి ఐదు గ్యారంటీలను అంకితం చేశారన్నారు. ఢల్లీలో కాంగ్రెస్ జండా ఎగుర బోతుందన్నారు.

# ప్రతి మహిళకు... లక్ష నగదు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ, తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని హావిరీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30 వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటివని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యోగులకు సంవత్సరానికి లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు ఆఫీసులో, ఇంట్లో కలిపి రెండు ఉద్యోగాలు చేస్తున్నారని ప్రశంసించారు. సంవత్సరానికి ప్రతి పేద మహిళకు లక్ష ఇస్తామని, ఆ డబ్బులను నేరుగా బ్యాంకుల్లో వేస్తామని హావిరీ ఇచ్చారు. తెలంగాణలో తరహాలోనే దేశంలోనూ కులగణన చేస్తామని, కులగణన చేస్తే అన్ని విషయాలు బయట పడతాయని వెల్లడిరచారు. దేశంలో ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, జాతీయ ఉపాధి హావిరీ పథకం కింద కార్మికులకు కనీసం వేతనం రోజుకి రూ.400 అందిస్తామని చెప్పారు. భారత్‌లోనే ప్రముఖ కంపెనీ ఓనర్లలో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లేరని అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యం ఉండాల్సినంత లేదని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో కూడా సర్వే చేసి, భారత్‌లోని ధనం ఎవరి దగ్గర ఉందో బయట పెడతామని అన్నారు. ప్రజల హక్కులను ప్రజలకు తప్పకుండా అందించి తీరుతామని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తెలంగాణలో ఇచ్చిన హావిరీలను అమలు చేసినట్లుగానే జాతీయస్థాయిలోనూ ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని రాహుల్ గాంధీ అన్నారు. మహిళా న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తాం. వాటిని నేరుగా బ్యాంకులోనే జమ చేస్తాం. ఇది ఓ విప్లవాత్మక పథకం. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ.లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదని అన్నారు. మోదీ ప్రభుత్వం ధనవంతులకే రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతుకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర ఇస్తాం. జాతీయస్థాయిలో కనీస వేతనం రూ.400కి పెంచుతాం. ఉపాధి హావిరీ కూలీలకు వేతనం పెంచుతాం. తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ జనజాతర సభ నిర్వహించింది. కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం, సీనియర్ నేతలు విహెచ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై బిఆర్ఎస్ సమర భేరీ

### కెసిఆర్ పిలుపుతో జిల్లాల్లో దీక్షలు

**హైదరాబాద్ ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** రైతుల కోసం బీఆర్ఎస్ పోరుబాటపట్టింది. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై సమరభేరి మోగించింది. అన్నదాతలకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. సాగునీరు అందక, కరెంటు లేక లక్షలాది ఎకరాల్లో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని, వరి, మక్కలకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని, రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలన్నారు. ఎన్నికల హావిరీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లాలో జరిగిన దీక్షలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు దీక్షలో ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత, వర్ధన్నపేట దీక్షలో మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, రైతులు, బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. నల్లగొండ, నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. జనగామ ఆర్టీసీ జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువన్నారు. సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఓ తల్లి ఔదార్యం... తల్లి కాంగ్రెస్ పిల్ల కాంగ్రెస్ ను పంచి ఇచ్చిన తల్లి

### పల్నాడు జగనళం సభలో బాబు

**పల్నాడు ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిసి ముందుకెళ్తున్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీని సీఎం జగన్ భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే అరాచకం దోచుకోవడం దాచుకోవడమేనని మండిపడ్డారు. 'ప్రజాగళం' యాత్రలో భాగంగా శనివారం గుంటూరు జిల్లాలోని పెదకూరపాడులో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నాయుడు కు తెలుగు తమ్ముళ్లు బ్రహ్మరథం పట్టారు. ఈ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కూడా పాల్గొన్నారు. జగన్ అనాలోచిత చర్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ వస్తుంది కాబట్టే.. ఆ పార్టీతో కలిశానని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసింది తమ కోసం కాదని రాష్ట్రం క్షేమం కోసమని చెప్పారు. రావణాసురుడిని చంపేందుకు వానర సైన్యమంతా కలిసిందని ఆక్షేపించారు. రాముడు దేవుడు అయినప్పటికీ వానరులతో కలిసి పోరాడారని చెప్పారు. వైసీపీ దోపిడీ దొంగలు కృష్ణా నది విరీదనే రోడ్డు వేశారని విరుచుకుపడ్డారు. ఇసుకాసురుడిని అంతం చేసి పేదలకు ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తామని తెలిపారు. ఆనాడు తాను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్‌వన్‌గా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్న సదుద్దేశంతో భాజపాతో పొత్తు పెట్టుకున్నామని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో అనేక అరాచకాలు జరిగాయి. ముస్లింలపై అనేక దాడులు జరిగాయి. ముస్లిం మహిళలు, బాలికలను వైకాపా నేతలు వేధించారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అలాగే ఉంటాయని హావిరీ ఇస్తున్నా. 2014 లోనూ భాజపాతో తెదేపా కలిసే ఉంది. 2014–2019 మధ్య ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా? రాష్ట్రంలో ముస్లింల రక్షణకు నేను హావిరీ ఇస్తున్నా. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి. ఏపీ నుంచి ఎంతోమంది అమెరికాకు వెళ్లారు. తెలుగువాళ్లు అమెరికా వెళ్లేలా ఫౌండేషన్ వేసింది ఎవరు? పోలవరం ప్రాజెక్టును నేనే 72 శాతం పూర్తి చేశాను. ఈ ఐదేళ్లలో పోలవరం మిగతా పనులు ఏమాత్రం చేయలేదు. తెదేపా అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తా. తెదేపా గెలిస్తే పెదకూరపాడులో ఐటీపార్కు ఏర్పాటుచేస్తా అని చంద్రబాబు అన్నారు. తల్లికి వందనం కింద మహిళలకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. కుటుంబంలో ఎంతమంది ఉన్నా అందరికీ ఈ పథకం వర్తింపజేస్తాం. పేదలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు సరఫరా చేస్తాం. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. ఇంతమంది సచివాలయ ఉద్యోగులు పింఛన్లు ఇవ్వలేరా ఎన్డీయే గెలిస్తే రూ.4వేల పింఛన్ ఇస్తాం అని చంద్రబాబు అన్నారు. తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి కొత్త నాటకం ఆడుతున్నాయి. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఒక తల్లి చెప్పారు. ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి ఏం చేస్తారు. పిల్ల కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీల్చాలని తల్లి కాంగ్రెస్ నాటకం ఆడుతోంది. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఇంట్లో తేల్చుకోవాలి. ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారని చంద్రబాబు అన్నారు. ఇది గమనించాలని అన్నారు. శ్రీకృష్ణదేవ రాయలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. యువకుడ్కెన రాయలు ఎంతో చురుకైన వ్యక్తని అన్నారు.

# పార్లమెంట్ పరిధిలోకి ఇడి, సిబిఐ

(మొదటి పేజీ తరువాయి)

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, సెక్యులరిజం, ఫెడరలిజం సిద్ధాంతాలను ప్రమోట్ చేసేందుకు సీపీఐ పోరాటం సాగిస్తుందని డి.రాజా తెలిపారు. పెరుగుతున్న అసమానత్వాన్ని తొలగిం చేందుకు అవసరమైన చర్యలను సీపీఐ తీసుకుంటుంది. సంపద పన్ను, వారసత్వ పన్ను వంటి పన్ను వనరుల బేస్‌ను విస్తరిస్తాం. ఆర్థిక వ్యవస్థ మరింత ఈక్వల్‌గా, న్యాయబద్ధంగా ఉండేందుకు కార్పొరేట్ టాక్స్

పెంచుతాం' అని ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఐ వాగ్దానం చేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని, రిజర్వేషన్ల పరిమితిపై రాజకీయంగా, చట్టబద్ధంగా పార్టీ పోరాడుతుందని సీపీఐ వాగ్దానం చేసింది. డీలిమిటేషన్, జనగణన వంటి క్లాజ్‌లను తొలగించి తక్షణం మహిళా రిజర్వేషన్ల అమలుకు పోరాడతామని తెలిపింది. జాతీయ జనగణన ప్రక్రియను నిలిపివేసి, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల కోసం తగిన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని, కులగణన చేపడతామని వాగ్దానం చేసింది. పౌరసత్వ (సవరణ) చట్టం రద్దు కోసం పనిచేస్తామని సీపీఐ వాగ్దానం చేసింది. ఎంజీఎన్ఆర్ఈజీఏ కింద కనీస వేతనాల పెంపు, క్యాలెండర్ ఇయర్‌లో వర్కింగ్ డేస్ 200 వరకూ పెంచేందుకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ తెలిపింది. అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధిస్తామని వాగ్దానం చేసింది. కేంద్రం జోక్యానికి తావులేకుండా సమాఖ్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు గవర్నర్ కార్యాలయాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌పై సాగిస్తున్న పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ వాగ్దానం చేసింది. ఎన్‌సీఈఆర్‌టీ, ఇతర పాఠ్య పుస్తకాల్లో బీజేపీ తీసుకువచ్చిన అహేతక, మతపరమైన మార్పులను రద్దు చేస్తామని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్‌ఈపీ)ని రద్దు చేసి, దేశవ్యాప్తంగా 'ప్రో–పీపుల్ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' తీసుకు వస్తామని తెలిపింది. యావత్ దేశ ప్రజానీకం కలిసికట్టుగా బ్రిటిష్ రాజ్‌ను ఓడిరచినట్టే, దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, జీవనవిధానాన్ని పరిరక్షించేందుకు ఆర్ఎస్ఎస్–బీజేపీ రాజ్‌ను సమష్టిగా ఓడిరచేందుకు ఇదే తగిన తరుణమని పేర్కొంది.

## తెలంగాణలో కాంగ్రెస్ పతనం ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి)

నెరవేర్చే స్థితిలో కాంగ్రెస్ లేదని విమర్శించారు. ఆ పార్టీ ఇచ్చిన హావిరీలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని చెప్పారు. తెలంగాణలో పదికి పైగా ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపాతోనే అభివృద్ధి సాధ్యమని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విశ్వ నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణకు రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీలు ఇచ్చి వంద రోజుల్లో చేసి తీరతామన్నారు. వాటిని అమలు చేయకుండా ఆయన తెలంగాణకు ఎలా వస్తారు. హావిరీలు అమలు చేయలేదు కానీ, పెద్ద పెద్ద ప్రకటనలు, సభలు పెడుతున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని కేంద్రమంత్రి హావిరీలను నెరవేర్చే స్థితిలో ఆ పార్టీ లేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన గ్యారంటీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గ్యారంటీలను అమలు చేయకుండా రాహుల్ గాంధీ తెలంగాణకు ఏమొహం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలను ఎక్కడ అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ హావిరీల అమలుపై లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రోజురోజుకు కనుమరుగవుతున్నదని చెప్పారు. తెలంగాణలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల తరవాత... వడ్డీతో సహా చెల్లిస్తాం



(మొదటి పేజీ తరువాయి)

అధినేత కేసీఆర్ పై మంత్రులు చేసిన వ్యాఖ్యలపై ఆయన తిప్పికొట్టారు. మంత్రులు తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారనిరైతుల సమస్యల గురించి కేసీఆర్ మాట్లాడితే అమాత్యులు ఆయన్ను తిడుతున్నారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అంటున్నారని ఆయనకు సిగ్గు ఉందా.? అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ తన మేనిఫెస్టోలో ఇతర పార్టీ వాళ్లను పార్టీలోకి తీసుకోవద్దని పెడతారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి తీసుకుంటామని అంటున్నారంటూ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల తర్వాత అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ్లీ అధికారంలోకి రాదని హరీష్ రావు జోస్యం చెప్పారు. 'విరీరు ఎన్ని చేస్తారో చేయండి. కానీ గుర్తు పెట్టుకోండి. మేము వడ్డీతో సహా విరీకు తిరిగి ఇస్తాం.' అని హెచ్చరించారు. విరీరు ఎన్ని చేసినా ఇచ్చిన హావిరీలన్నీ అమలు చేసే వరకూ మిమ్మల్ని వదిలి పెట్టమని, వెంట పడతామని అన్నారు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. '200 మంది ఆత్మహత్య చేసుకుంటే కాంగ్రెస్ నేతలకు పరామర్శించడానికి సమయం లేదు. కేసీఆర్ హయాంలో పుట్ల కొద్దీ ధాన్యం పండితే.. కాంగ్రెస్ హయాంలో పుట్టెడు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదు. ఎకరానికి రూ.15 వేల ఆర్థిక సాయం చేయలేదు. పంటకు మద్దతు ధర ఇవ్వలేదు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఒక్క హావిరీ నెరవేర్చలేదు. కేంద్రంలో ఉన్న బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రైతులకు సహాయం చేయాలి. కేసీఆర్ కాలు పెట్టగానే బీజేపీ కళ్లు తెరిచి దీక్షలు చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు వెంటనే ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం ఇవ్వాలి. కాంగ్రెస్ నేతలు చిల్లర, బోగస్ మాటలు పక్కన పెట్టి రైతుల్ని ఆదుకోవాలి.' అని డిమాండ్ చేశారు. రుణమాఫీ అయి ఉంటే కాంగ్రెస్ కు ఓటు వేయమని, కాకపోతే బీఆర్ఎస్ కు ఓటు వేయమని కోరారు హరీష్ రావు. కాంగ్రెస్ వచ్చింది కేసీఆర్ కిట్ బంద్ అయ్యిందని తెలిపారు. రైతులకు సాగునీరు, రైతు బంధు రావడంలేదని విమర్శించారు. బీబీ పాటిల్ బీఆర్ఎస్ లీడర్లను కొంటున్నారని ఆరోపించారు

## ఎన్నికల్లో అస్థిరతకు చైనా కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ విరీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది. తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే. వారిద్దరూ ఏఐతో ఎదురవుతున్న సరికొత్త సవాళ్ల గురించి చర్చించారు. 'ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు అని మోదీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఏఐ పెద్ద అవకాశమని అయితే సవాళ్లు ఉన్నాయని బిల్‌గేట్స్ హెచ్చరించారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి



**చంద్రగిరి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపాన ఆనందగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన 54 అడుగుల సుబ్రహ్మణ్యశ్వర స్వామి విగ్రహం నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. స్వామివారి ఆలయంలో కోరుకున్న భక్తుల కోర్కెలు నెరవేరుతుండటంతో ఇక్కడికి ప్రతినిత్యం భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## ఈటలలకు ఆరె కటికల మద్దతు

### ఆరె కటిక సేవా సమితి అధ్యక్షులు కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి



**మల్కాజ్గిరి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గెలుపే లక్ష్యంగా ఆరెకటికల ఓట్లన్నీ బీసీ నేత బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కే వేస్తామని, ఇందుకు గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తున్నామని తెలంగాణ అరె కటిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి ఆరె కటికల సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో 18 వేల మంది ఆరె కటిక సామాజిక వర్గం ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈటల రాజేందర్ ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి వన్నె తెచ్చారని అన్నారు. బీసీ బిడ్డ ఈటెల గెలుపు కోసం బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడే ఈటల రాజేందర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఈటెల గెలుపుతో ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మోడీ చరిష్మాతో ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## తుక్కుగూడ సభకు కారేపల్లి నేతలు




**కారేపల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** తుక్కుగూడలో జరగనున్న భారీ బహిరంగ సభకు శనివారం కారేపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలు నుండి వందలాది మంది నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కారేపల్లి మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ఎస్టి సెల్ మండల నాయకులు మేదరు టోనీ ఆధ్వర్యంలో నాయకులు వివిధ వాహనాలలో తరలి వెళ్లారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మనోహరాబాద్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని డిఆర్డిఓ జిల్లా అధికారి ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా కనీసం మద్దతు ధర రావాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వము వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని గ్రామాలైన పరికిబండ, లింగరెడ్డిపేట్, రంగయ్యపల్లి, కూచారం గల గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య కార్యదర్శి పద్మ, ఏపిఎం పెంటగౌడ్, ఏఈఓ సచిన్, సిసి విజయలక్ష్మి, శోభారాణి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, గ్రామసంఘం నాయకులు, వివోఏలు రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

## పింఛన్ కోసం వచ్చి స్పృహ తప్పిన వృద్ధుడు



**కారేపల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు కు పింఛన్ కోసం వచ్చిన ఓ వృద్ధుడు స్పృహ తప్పి కింద పడిపోయాడు. పింఛన్ కోసం క్యూలో నిల్చున్నాడు ఒకవైపు ఎండ తీవ్రత మరోవైపు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. పెన్షన్ తీసుకోవడానికి వచ్చిన వినియోగదారులు పైకి లేపడంతో, బ్యాంక్ సిబ్బంది వచ్చి పింఛన్ డబ్బులు ఇప్పించి పంపించారు. వేసవికాలం కావడంతో వచ్చే వినియోగ దారులకు త్రాగునీరు సరిపడ ఫ్యాన్లు సరిపడ కుర్చీలు ఏర్పాటు చేయాలని వినియోగదారులు బ్యాంకు అధికారులను కోరారు.

# చిలుకా నగర్ లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**చిలుకా నగర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలుకానగర్ చౌరస్తాలో బిజెపి కమలం పువ్వు జెండాను డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ అందరికీ బిజెపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1980 లో స్థాపించిన బిజెపి పార్టీకి నేటికి 44 ఏళ్లయింది. ఈ నాలుగు దశాబ్దాల కాలంలో బిజెపి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందిని పార్టీకోసం ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేశారని మరెందరో తమ ప్రాణాలను సైతం అర్పించారని కేవలం రెండు సీట్లతో ప్రారంభం అయినా బిజెపి ప్రయాణం ఇంత ఇంతయై వటుడు ఇంతై అనంటూ... నేడు 303 సీట్లతో అధికారంలో ఉంది. అంతేకాకుండా 11 కోట్ల ప్రాథమిక సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ. రాబోయ్యే ఎన్నికల్లో మరోసారి నరేంద్ర మోడీకి దేశ ప్రజలంతా మద్దతు ఇచ్చి అధికారంలోకి తీసుకురావాలని అందుకు కార్యకర్తలు శ్రమించి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, సీనియర్ నాయకులు గోనె అంజయ్య ముదిరాజ్, పలుగుల యాదగిరి,పాల్వంచ విఠల్, బొమ్మగోని దాస్ గౌడ్, శామీర్ పేట చంద్రయ్య, బోడ విద్యాసాగర్, పుప్పాల వేంకటేష్, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్, యువమోర్చ అధ్యక్షులు డప్పు దత్తసాయి, దళితమోర్చ అధ్యక్షులు దాసరి యాదగిరి, కిసాన్ మోర్చ అధ్యక్షులు కావాలి నర్సింహ్మ ముదిరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, ప్రభావతి, బిజైవైయం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రావు, పారుపాటి రాంరెడ్డి, బొమ్మ రమేష్, పోలోజు శ్రీనివాస్ చారి, ఆలె నరేందర్, రామకృష్ణ గౌడ్, సుదర్శన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, దర్గా కృష్ణ, తాటికంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ శ్రేయస్సు కోసం స్థాపించిన బీజేపీ

### హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చైతన



**హబ్సిగూడ, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన ముఖ్యఅతిథిగా విచ్చేసి బిజెపి జెండా ఆవిష్కరణ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టీ బీజేపీ అని, దేశం లో రెండు సీట్ల నుండి 303 సీట్ల తో ఎదిగి మూడోసారి ఘన విజయం సాధించనుందని అన్నారు. ఎలాంటి అవినీతి, అక్రమాలు లేని ఒకే ఒక పార్టీ బీజేపీ యేనన్నారు. దేశ అభివృద్ధి, ప్రగతి కొరకు మళ్ళీ ప్రజలు బీజేపీ అవకాశం ఇస్తారని ఎందరో త్యాగ జనుల పోరాట ఫలితం బీజేపీ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాస చారి, బిజెపి సీనియర్ నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, వేములకొండ వెంకన్న గౌడ్ సంజయ్ పటేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, ఏవిచారి ముశిగంపల శివగౌడ్, సంగప్ప పూజారి సోమయ్య, కోటమర్తి వెంకటేష్, పూల కృష్ణ వెంకటేశ్వర్లు వెంకన్న, లక్ష్మి, రేణుక, సుధా అరుణ నారాయణదాసు అంజయ్య పటేల్, లింగం దుర్గేష్, మధు, లింగంచారి సాయినాథ్ వెంకటయ్య, రవి హరిబాబు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

### పోలవరంలో వైయస్సార్సీపీ గెలుపు ఖాయం

### ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, అభ్యర్థి రాజ్యాలక్ష్మి



**కుక్కునూరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** కుక్కునూరు మండలం, గోమ్ముగూడెం దాచారం పంచాయితీ పరిధిలో అర్వాపల్లి గుండుగూడెం గుండంబోరు లచ్చిపేట నేమిలిపేట దాచారం బెస్తగూడెం ఉప్పరామద్దిగాట్ల సీతారమపురం గోమ్ముగూడెం గ్రామాలలో స్థానిక ప్రజా, ప్రతినిధులు పార్టీ శ్రేణులులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యాలక్ష్మి నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు బాలరాజు కి రాజ్యాలక్ష్మి కి డప్పు వాయిద్యాలతో డీజే సౌండ్స్ తో పూలవర్షం కురిపించి జై జగన్, జై బాలరాజు అన్న, జై రాజ్యాలక్ష్మి అక్క అనే నినాదాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు బారి బైక్ ర్యాలీ, భారీ జనసంద్రోహం మధ్య ప్రచారరాథంతో రోడ్డుషో నిర్వహించి ప్రతిఇంటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఐదేళ్ల జగనన్న పాలనలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రతి గడపకు వివరించి మరొక్కసారి రాజ్యాలక్ష్మి ని అశ్విర్వాదించలీ అని కోరారు. అనంతరం ప్రతిపక్షాలు నామీద గెలవలేక నేను ఆదివాసీ అడబిడ్డను కాదు అని కుట్రలు చేస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసిన కుతంత్రాలు చేసినా భయపడేది లేదు అని, రాబోయే రోజుల్లో నామీద దృష్ప్రచారం చేసిన వాళ్ళని చట్టపరంగా న్యాయపరంగా, చర్యలు ఎదుర్కొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేబ్రోలు గీతవాణి కుక్కునూరు సర్పంచ్ రావు మీనా, వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, మండల పార్టీ అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు స్థానిక ఎంపీటీసీ సోడే సాధు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపివి దొంగ దీక్షలు..

# సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గోస పట్టడం లేదని తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడిచిన ప్రజలు ఇచ్చిన హామీలు అమలు నోచుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువును తెచ్చిందని ఎద్దేవా చేశారు. రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ రైతు దీక్షలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో నేటికీ 200 మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకొన్నారని పేర్కొన్నారు. రైతుల పాడించిన పంటలు ఎండి పోయిన ఒక్క మంత్రి రైతులను పరామర్శించడం లేదన్నారు.రెండు లక్షల రుణమాఫీ లేదనీ పంటలకు 500 బోనస్ ఇవ్వలేదని తెలిపారు. బిజెపి పార్టీ దొంగ దీక్షలు చేస్తోందని తెలిపారు. బిజెపి నాయకులు ఢిల్లీ వెళ్లి చేయాలని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు ఉండి రైతులను ఆదుకోవడం లేదనీ తెలిపారు. బిజెపి రైతులకు చేసింది శూన్యమని తెలిపారు. కాంగ్రెస్ వచ్చింది రైతులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ మేడలు వంచుటాకె కేసీఆర్ రైతుల వద్దకు వెళుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు భృతి లేదన్నారు. వెంటనే ఎకరం 25 వెలు నష్ట పరిహారాన్ని అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మెదక్ ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి జహరాబాద్ ఎంపి అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నాయకులు బుచ్చిరెడ్డి నరహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పహాడీ షరీఫ్ లో ఇఫ్తార్ విందులు

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు అని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడి షరీఫ్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ఖర్జూర పండు తినిపించి ఉపవాసాన్ని విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజా పేరుతో కఠోర ఉపవాసం చేసే ముస్లిం సోదరులు నియమ నిష్టలతో రంజాన్ మాసంలో ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్ష చేస్తారన్నారు. హిందూ, ముస్లిం సోదరులు అన్నదమ్ముల కలిసి మెలిసి రంజాన్ ఉపవాస దీక్షలో పాల్గొనడం శుభసూచికం అన్నారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచితనం, సంస్కారం అలబడుతుందని మత సామరస్యానికి ప్రతీక అన్నారు. రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండల్ యాదవ్, చల్వాది రాజేష్, యూసుఫ్ పటేల్, ఎంఐఎం నాయకుడు హైమద్ సాది తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**నాచారం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ నోమా బస్టాప్ దగ్గర స్వర్గీయ ముస్కె సరస్వతి యాదవ్ జ్ఞాపకార్థం దాతలు ముస్కె రాజమౌళి యాదవ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగి పోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాల నుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, నెమలీ రవి, అల్లాడి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## రామంతపూర్ లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం

### పార్టీ జెండా ఎగుర వేసిన ప్రభాకర్



**రామంతపూర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామంతపూర్ డివిజన్ లో పోలింగ్ బూత్ 6 సెంటర్లలో గల బూత్ ల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, పార్టీ మద్దతు దారులు తో కలిసి రామంతపూర్ గంగపుత్ర సంఘం ఎదురుగా ఇందిరానగర్ లో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , ఇందిరానగర్ జెండా సర్కిల్ రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి బిజెపి నాయకులు దళిత మోర్చా రాష్ట్ర నాయకులు బుర్ర రాజేశ్వర్ బాలకృష్ణ నగర్ కమాన్ దగ్గర బాలకృష్ణ నగర్ డెంటల్ హాస్పిటల్ దగ్గర బిజెపి నాయకులు, సెన్సార్ బోర్డ్ మెంబర్ ముత్తినేని జగదీష్ కామాక్షి పురం సర్కిల్ దగ్గర బిజెపి ఉప్పల్ అసెంబ్లీ మాజీ కౌన్సిలర్, బిజెపి నాయకులు చింతోజు శ్రీనివాసాచారి ముఖ్య అతిథులుగా విచ్చేసి పార్టీ జెండాలు ఆవిష్కరించి తదుపరి టిఫిన్ బయటక్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడి మృతి



**మనోహరాబాద్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామంలో బ్యాగారి స్వామి తనకు ఇద్దరు కుమారులు. అయితే తన చిన్న కుమారుడు ప్రశాంత్ (24) ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు తేదీ 5 నాడు నా భార్య కలిసి అల్లాపూర్ లోని చిన్న కుమార్తె వద్దకు వెళ్ళినారని తన కుమారుడు అక్కడికి వచ్చి సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటికి తిరిగి ముఖం అయ్యాడు. అయితే మేము రాత్రి 10 గంటలకు చేరుకునే సరికి చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నా కుమారుని ఇతరుల సహాయంతో కిందికి దించినానని మనోహరాబాద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే నా కుమారుడు గతంలో ఒక అమ్మాయిని ప్రేమించినాడని పెళ్లికి వాళ్ళ ఇంటిలో ఒప్పుకోలేదని మనస్థాపానికి గురై ప్రతిరోజు మద్యానికి బానిసై ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడని తన కుమారుని శవాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు. ఎస్ఐ కరుణాకర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ




**పహాడిషరీఫ్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరు ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని జల్పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వాణి రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం జల్పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీ బస్ స్టాప్ నుంచి విజయలక్ష్మీ గార్డెన్ వరకు శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో భాగంగా శ్రీరామ్ కాలనీ ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటర్లకు ఓటు విలువ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యం ప్రజలకు ఓటు అని పిలవబడే శక్తివంతమైన హక్కును కల్పించిందన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్క ఓటరు వచ్చే ఎన్నికలలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుదర్శన్, వార్డు ఆఫీసర్స్, శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, నూతన ఓటర్లు పాల్గొన్నారు.

# యాదన్న స్మారక భవనం పనులకు శంకుస్థాపన

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య




**కారేపల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి మండల కార్యాలయానికి అమరుడు గండి యాదన్న భవన్ గా నామకరణ చేసి శనివారం మండల కేంద్రంలో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని కార్యాలయ స్థలంలో ఎర్రజెండాని ఆవిష్కరించి కార్యాలయానికి యాదన్న స్మారక భవన్ గా నామకరణం చేశారు .ఈ సందర్భంగా గుమ్మడి నరసన్న మాట్లాడుతూ కామ్రేడ్ యాదన్న దశాబ్దాల కాలం పాటు ఈ ప్రాంత ప్రజల దైనందిన సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అనేకమందికి అండదండగా ఉన్నారని ఆయన స్మారకంగా ఆఫీస్ నిర్మాణం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు. ప్రజ సమస్యలపై పోరాట కేంద్రంగా వర్ధిల్లాలని ఆయన అభిలాషించారు. యాదన్న పేరిట స్మారక భవన్ కు స్థలాన్ని దానంగా ఇచ్చిన బాలుకు ఆయన విప్లవ వందనాలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రజల తరఫున నిజాయితీగా పోరాడేందుకు ఇవాళ కమ్యూనిస్టుల అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కమ్యూనిస్టులకు ఒక కేంద్రం కూడా అవసరమని ఈ విప్లవ కేంద్రం నుండి మండల ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించేందుకు అణువుగా మారాలని ఈ భవన నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆదుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ యాదన్న స్మారక భవనం నుండి మండలంలో ఉన్న ప్రజలందరికీ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల కేంద్రంగా అభివృద్ధి కావాలని అన్నారు. యాదన్న జీవితాంతం అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని ఆరోగ్యాన్ని కుటుంబాన్ని సైతం వదిలి పని చేశాడని ఆయన చేసిన త్యాగం మరవకుండా మనందరం ప్రజల తరపున పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర అరుణ ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ నాయని రాజు ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ శివలింగం జాటోత్ కృష్ణ గుమ్మడి సందీప్ రాకేష్ వద్దే వెంకటేశ్వర్లు తేజ నాయక్ సత్తిరెడ్డి వీరన్న గుమ్మడి సరోజిని సత్తిరెడ్డి నాగేశ్వరరావు యాకోబు షావలి యాదన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరిలోవలో వైభవంగా ఉగాది సంబరాలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** బాలభాను అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో శనివారం వైభవంగా ఉగాది సంబరాలు నిర్వహించారు. ఆరిలోవ ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపకార్ సేవా సంస్థ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు సభ్యుల ఉద్దేశించి మాట్లాడారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ నిరంతరం దైవ కార్యక్రమాలలో పాల్గొని పురోహితులు అర్చకుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. పంచాంగ కర్త జ్యోతిష్య విశారద బ్రహ్మశ్రీ తెన్నేటి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణులు సమిష్టిగా తమ సమస్యలు పరిష్కరించే దిశగా సాగాలని సూచించారు. పురజనుల హితము కోరుకునే బ్రాహ్మణుడు సమాజంలో మార్గదర్శిగా గుర్తింపు పొందారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాలభాను అర్చక, పురోహిత సంఘం అధ్యక్ష కార్యదర్శులు కామేశ్వర శర్మ, మావుడూరు కిషోర్ కుమార్ శర్మ, సంఘం వ్యవస్థాపకులు పంతుల వెంకటరమణ శర్మ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ తెన్నేటి శ్రీనివాస శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు నూతన వస్త్రాలు నూతన పంచాంగాలు అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు.

# పెబ్బేరులో డంపింగ్ యార్డ్ కంపు

## ఇష్టారాజ్యంగా చెత్తను తగలబెడుతున్న మున్సిపాలిటీ



**పెబ్బేరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీ ప్రజలకు డంపింగ్ యార్డు సమస్య వెంటాడుతోంది. డంపింగ్ యార్డులో పేరుకు పోయిన చెత్తను ఇష్టారీతిగా తగలబెట్టడంతో దట్టమైన పొగలు పట్టణ వాసులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఈ పొగవల్ల శ్వాసకోశ సమస్యలు వస్తాయని ప్రజలు భయపడుతున్నారు. అసలే ఎండాకాలం ఎండలు భగభగ మండుతున్న తరుణంలో డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తగలబెట్టడంతో పొగవల్ల రోగాల బారిన పడటంతో పాటు వేడికి ఆందోళనకు గురవుతున్నారు. పెబ్బేరు పట్టణంలో జర్నలిస్ట్ కాలనీ ప్రక్కన ప్రస్తుతం చెత్తను డంపింగ్ చేస్తున్నారు.పక్కనే మాస్టర్ మైండ్ పాఠశాల, సంత ఉండడంతో వేలాదిమంది ప్రతి శనివారం సంతకు వస్తూ ఉంటారు.అక్కడ చెత్తను తగలబెట్టడంతో స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.చాలామంది పొగవల్ల రోగాల బారిన పడ్డారు.మునిసిపల్ సిబ్బంది, నిప్పు పెట్టిన సమయాలలో వచ్చే పొగ మంచులా వ్యాప్తించి పట్టణంలోని పలు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. చిన్నారులకు, వృద్ధులకు,ఆస్తమా రోగులకు శ్వాసకోశ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుందన్నారు.ఇకనైనా డంపింగ్ యార్డును పట్టణానికి దూరంగా మార్చాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరడానికి ఫోన్ చేయగా ఫోను ఎత్తడం లేదు. ఇదే విషయం మున్సిపల్ చైర్మన్ కు ఫోన్ చేయగా ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ కు చెప్పినా కూడా వినిపించు కోవడంలేదని, ఆ డంపింగ్ యార్డ్ వల్ల స్థానికంగా సంత ప్రజలు పాఠశాల విద్యార్థులు పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ




**సిరిసిల్ల కలెక్టరేట్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** యాసంగి- 2023-24 సీజన్ కి సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఏ పీఎంలు, కేంద్రాల ఇంచార్జీలు, బుక్ కీపర్లు, కమిటీ సభ్యులకు శనివారం శిక్షణ ఇచ్చారు. డీఆర్డీఓ కార్యాలయానికి కేటాయించిన వరి ధాన్యం (44) కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్యాడీ క్లీనర్ ద్వారా పట్టిన ధాన్యాన్ని సంబంధిత ఏఈఓ సర్టిఫై చేసి ధాన్యమును మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అలాట్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రములో ఎటువంటి సమస్యలు రాకుండా, సజావుగా సాగేలా చూసుకోవాలని, షిఫ్ట్ చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఓపి ఎం ఎస్ లో సవరించిన విధానం ఆధారంగా కొత్తగా ప్రవేశ పెట్టినటువంటి ఐరిష్ రైతు వారీగా నమోదు చేయాలని, తాగునీరు, నీడ సౌకర్యం ఉండేలా చూడాలని వివరించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల డీఎం జితేంద్ర ప్రసాద్, అదనపు డీఆర్డీఓ జీ శ్రీనివాస్, డీపీఎం పాపారావు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు సరిత జిల్లా సమాఖ్య కార్యదర్శి రజిత, సివిల్ సప్లై కార్యాలయం సిబ్బంది నాగాచారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**పెబ్బేరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన శనివారం పెబ్బేరు మండలంలోని రంగాపురం జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.దీనికి సంబంధించి పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన వినాయక మాతప్ (25) శనివారం ఉదయం తన బైక్ పైన హైదరాబాద్ నుండి తన స్వగ్రామానికి వెళ్తుండగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులో పెట్రోల్ బంక్ ముందు జాతీయ రహదారిపై ముందు వెళ్తన్న బైక్ ను ఢీకొట్టి రోడ్డుకు మధ్యలో పడిపోయాడు. దీంతో వెనకాలే వస్తున్న ఓ గుర్తు తెలియని వాహనం అతని తలపై నుండి వేగంగా వెళ్లడంతో హెల్మెట్ ఉండగానే తల నుండి మెదడు బయటికి చిట్లి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచరం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతుడి వద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా పేరు, తదితర వివరాలను సేకరించి వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి గురు సంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ శ్రీ అయ్యప్ప దేవాలయం వద్ద ధర్మ శాస్త్ర సేవా సంఘం అధ్యక్షుడు ముద్దగౌని చంద్రమౌళి గురు స్వామి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బాగ్ అంబర్ పేట్ పద్మ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వెంకట్ రెడ్డి, నేమూరి సాంబశివ గౌడ్, నెల్లెట్ల స్వామి, సతీష్ ముదిరాజ్, ఎరుకల శ్రీధర్, అంతటి యాదగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంటలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**నల్లకుంట, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం పోలింగ్ బూత్ సెంటర్ 5లో నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ చరిత్ర గురించి తెలుసుకోవడం ఓటర్ లిస్టు వెరిఫికేషన్ చేసిన తర్వాత ఇంటి నుంచి తెచ్చుకున్న టిఫిన్ బాక్స్ లను వారు ఆరగించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రక్త దానం శిబిరం

### మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత




**వైరా, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు ఏప్రిల్ 7వ తేదీ ఆదివారం రోజున తలసేమియా పిల్లల సహాయం కోసం స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నామని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మోహన్ రావు తెలిపారు. శనివారం గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు బ్రతికి ఉన్నంతకాలం ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవలసి ఉంటుందని, ప్రస్తుత ఎండాకాలం సీజన్ లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పిల్లలు రక్తం దొరకక చాలా యిబ్బంది పడుతున్నారని, కొంతమంది చిన్నారులు చనిపోతున్నారని, ఒకరు రక్తదానం చేయడం వలన తలసేమియా చిన్నారులకు 20 రోజుల జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారని, మనం చేసే రక్తదానం చిన్న పిల్లల ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు మానవతా హృదయంతో స్పందించి రక్తదానం చేసి చిన్నారుల జీవితాల్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ నెంబర్ 8309633034 సంప్రదించాలని కోరారు.

## ఈ నెల 9న... ఉగాది పంచాగ శ్రవణం



**కర్నూలు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** శ్రీ క్రోధినామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి సందర్భంగా ఈ నెల 9న మంగళవారం సాయంత్రం ఉగాది పంచాగ శ్రవణం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, కార్పోరేటర్ శ్రీరామ సేవామండలి నగరూరు శ్రీనివాసరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను హిందూ ధర్మ ప్రచార మండలి ధార్మిక సేవా సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటల నుండి పండితులచే శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహ కార్యక్రమం, 17 వ తేదీ శ్రీరామ కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం రామకృష్ణ, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు రామకృష్ణ సేవక్ దాస్ జీ ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ శ్రీమహాలక్ష్మి, బి.శ్రీరాములు, ఆరవీటి రమేశ్ శ్రేష్టి, కృష్ణ కాంత్, ఆలయ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, శర్మ, జట్టి యాదవ్, సంపతి రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నరికిన వ్యక్తికి జరిమానా



**తూప్రాన్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో, మెయిన్ రోడ్ పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రక్కన చెట్లను నరికి వేయడం జరిగింది. మున్సిపల్ అధికారులు చెట్లను నరికి వేసినందుకు కేతారం అనే వ్యక్తికి ఐదు వేల రూపాయల జరిమానా విధించినారు. ఇకముందు ఇలాంటి దుస్సాహసాలకు పాల్పడిన వారికి చెట్లను నరికి వేసిన వారికి చట్టపరమైన కఠిన చర్యలను తీసుకొని శిక్ష విధించడం జరుగుతుందని మున్సిపల్ ఆఫీసర్స్ మేనేజర్ రఘువరన్ టౌన్ ప్లానింగ్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు.



బాగ్ అంబర్ పేట్ పోలింగ్ బూత్ 49 లో బిజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ జీ,ఎస్.రాజేందర్, టి.వెంకటేష్, సి.రామస్వామి, ఆర్.రాజేష్, ఏ.మురళి, జి.నవీన్, తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్పేట, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):*

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన




**ఉప్పల్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం విశ్వప్రభ దేవి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కస్తూరి తిలకం, గురు బ్రహ్మ, గజానన, ఆంగికం భువనం, వినాయక కౌతం, కొలువైతివా, జతిస్వరం, కృష్ణం కలయసఖి, బ్రహ్మాంజలి, దశావతారం, రామాయణ శబ్దం, స్వర జతి మొదలైన అంశాలను కళాకారులూ విదిష, సాన్విక, యువిన, ప్రణవి, లక్ష్మి ప్రియా, వసుధ, సంజన, రుచిక, సహస్ర, మోక్ష, శ్రీహిత, వైష్ణవి, కృతి, నిత్య, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## పీలేరులో క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం



**పీలేరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** స్థానిక చిత్తూరు జాతీయ రహదారిపై ఉన్న శ్రీ భువన విద్యాలయం నందు పీలేరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పాఠశాల ఆవరణలో క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. క్రికెట్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు నాగరాజ, శ్రీధర్, లాలా మాట్లాడుతూ పీలేరు నందు ప్రొఫెషనల్ కోచ్ లతో, అత్యుత్తమ సౌకర్యాలతో, క్రికెట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, పీలేరు ప్రాంత క్రీడా కారులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనేలా తర్ఫీదు ఇవ్వడం తమ ప్రత్యేకత అని అన్నారు. ఈ క్యాంప్ ఉదయం 6.30 నుండి 8 గంటల వరకు, సాయంత్రం 4.30 నుండి 6.30 వరకు జరుగుతుందని తెలిపారు. తమకు శ్రీ భువన విద్యాలయం మైదానాన్ని అందించిన విద్యాలయం చైర్మన్ ఉమా రమాదేవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భరత్, షాహెద్, బాను, పీడీ లు చంద్రమౌళి, కిషోర్, నరేష్, నరేంద్ర, ప్రదీప్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంటలో బీటీ రణదవే వర్ధంతి



**బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ బతుకమ్మ కుంట లేబర్ అడ్డా పై కార్మికులు బీటీ రణదవే 34వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షుడు జి.రాములు పాల్గొని బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీటీ రణ దేవే ఆశయాలను కొనసాగిస్తామని,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని, కార్మిక హక్కులను కాపాడుకుందామని కార్మికులు నినాదాలు చేశారు. అనంతరం రాములు మాట్లాడుతూ సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదీవే 1908లో బొంబాయి ప్రెసిడెన్సీ లోజన్మించారని, చిన్నతనంలోనే స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. 1928లోనే భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న ఆయన కార్మిక వర్గ సమస్యల పైన నిరంతర పోరాటం చేశారన్నారు. 1970లో సిఐటియు ఆవిర్భావ అధ్యక్షుడిగా ఉండటమే కాకుండా తాను మరణించే వరకు అధ్యక్షుడిగా కొనసాగారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి.సుబ్బారావు, తిరుపతయ్య, ఈ ర్య,యాకయ్య, రమ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆశ్రయ అనాథ శరణాలయంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం పృద్వి ఆధ్వర్యంలో వృద్ధులకు, చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశం, రమేష్, ఆంజనేయులు చౌదరి, సందీప్, రమాకాంత్, పూర్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



కారేపల్లి మండల మాదారం గ్రామ పంచాయతీలో ఐదు లక్షలతో మంజూరైన సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కలిసి సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరారు. దీంతో కొత్త కాలనీకి సిసి రోడ్లను మంజూరు చేసుకోవడం జరిగింది.

*-కారేపల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):*

## తుక్కుగూడ సభకు పెబ్బేరు నేతలు



**పెబ్బేరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే జన జాతర బహిరంగ సభకు పెబ్బేరు మండలం నుండి శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నేటి జనజాతర సభతో కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపడుతుందని అన్నారు. అన్ని వర్గాలను ఆకర్షించేలా మేనిఫెస్టో ఉంటుందని చెప్పారు. తుక్కుగూడ సభతో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని గుర్తు చేశారు.

## జామా మసీదులో ఇఫ్తార్ విందు

### హాజరైన వంటేరు ప్రతాప్ రెడ్డి



**తూప్రాన్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ ముస్లిం సోదరులకు మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ షేక్ బురాన్ ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేశారు. జామా మసీదులో ఇఫ్తార్ దావత్ లో ముఖ్య అతిథిగా తాజా మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముస్లిం సీనియర్ నాయకుడు షేక్ బురాన్ కు ఖర్జూర పండును తినిపించి ఉపవాసంను విరమింప చేశారు. తెలంగాణ ప్రజలందరినీ అల్లా సుఖ సంతోషాలతో చూడాలని ప్రతాప్ రెడ్డి అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎండి. అహ్మద్, సత్తార్, షేక్ అఖిల్, ఖలీల్, అప్సర్, ఫారుక్, హుసేని, నాయకులు మన్నె శ్రీనివాస్, చంద్రారెడ్డి, ఆబోతు రాజు యాదవ్, సతీష్ చారి, చక్రవర్తి, ముస్లిం సోదరులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**పెబ్బేరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామంలో ఎంఐఎం మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ పండగ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఫ్రోజ్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ పర్వదిన వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఐఎం మండల ఉపాధ్యక్షులు జాకీర్,ఎండి గౌస్,అమేర్,సమీర్, ఆమీన్ పాషా, ఇర్ఫాన్ తోమాలపల్లి గ్రామ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లి రైతు బజార్ లో..

## సిసి కెమెరాలు ఏర్పాటు చేయండి



**మొవ్వ, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** చల్లపల్లి గ్రామ పంచాయతీ లోని రైతు బజార్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. రైతు బజార్లో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం కూరగాయలు కొనేందుకు వచ్చే వినియోగదారులు సీసీ కెమెరాలు లేక ఒకరి బైక్ నీ మరొకరు బైక్ అనుకోని తీసుకొని వెళ్ళిపోతున్న సంఘటనలు జరుగుతున్నాయి. రైతు బజార్ నుంచి సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు నిర్వహణపై ప్రత్యేకంగా విజ్ఞప్తులు ఉన్నాయి. వారాంతరపు రోజుల్లో సెల్ ఫోన్లు, పర్సులు పోతున్నాయని బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఫిర్యాదు దారుల పరిష్కారం కోసం సిసి టీవీ ఫుటేజ్ ని పోలీస్ లు అడుగుతున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని రైతు బజార్ యాజమాన్యానికి విన్నవించినా స్పందించడం లేదని వినియోగదారులు పోలీస్ సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి చల్లపల్లి రైతు బజార్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజల బైక్ లు, ఇతర సామాగ్రి పోకుండా చూడాలని స్థానిక ప్రజలు యాజమాన్యాన్ని కోరారు.

# దేశాభివృద్ధి రక్షణ బీజేపీతోనే సాధ్యం

### చర్లపల్లి పారిశ్రామికవేత్తల సమావేశంలో ఈటల

**చర్లపల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మెడిన్ఇండియా మెకిన్ఇండియా నినాదంతో దేశంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడికి దక్కుతుందని మాజీమంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ బిజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం చర్లపల్లి ఐలా, చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం ఫేజ్ 1,2,3ల అధ్వర్యంలో చర్లపల్లి అడిటోరియంలో ఏర్పాటు చేసిన పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమ్మేళనం లో చర్లపల్లి ఐలా అధ్యక్షుడు జెక్క రోషిరెడ్డి, మాజీ ఎమ్మేల్యే ఎన్వీఎస్ఎన్ ప్రభాకర్ తో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా పారిశ్రామిక వేత్తలను పరిచయం చేసుకుని వారితో మాట్లాడారు. రాజేందర్ మాట్లాడుతూ దేశ అభివృద్దితో పాటు దేశరక్షణ బిజేపితోనే



సాధ్యమని దేశంలో బిజేపి ప్రభుత్వ హయంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో నేషనల్ హైవేలను మూడు రెట్లు పెంచారని తెలిపారు. అలాగే సింగిల్ లైన్లతో నడుస్తున్న రైల్వేను డబుల్ త్రిబుల్ లైన్లుగా మార్చడంతో పాటు పూర్తి స్వదేవి పరిజ్ఞనంతో వేగంగా వేల్లే వందేభారత్ రైళ్ళను తీసుకువచ్చారని అన్నారు. 2014కు మందు దేశంలో 75 ఎయిర్ పోర్టులు ఉంటే నేడు 150కి పెంచిన ఘనత నరేంద్రమోడి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. దేశానికి విదేశి మారకద్రవ్యం నిలువలు పెంచడంలో పారిశ్రామికవేత్తల సేవలు వేలకట్ట లేనివని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక రాయితీలను ఎప్పటికప్పుడు చెల్లిస్తు అండగా నిలుస్తుందని తెలిపారు. నరేంద్ర మోడి ప్రధానమంత్రిగా మాటలతో కాకుండ చేతల్లో చూపించారని మరోసారి నరేంద్రమోడిని ప్రధానమంత్రి చేసుకుని మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. సుమారు 1500 వందల కోట్లతో సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, చర్లపల్లి రైల్వేస్టేషన్ల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తనను మల్కాజిగిరి ఎంపిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఐలా చైర్మన్ జెక్క రోషిరెడ్డి, మాజీఎమ్మేల్యే రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎన్వీఎస్ఎన్ ప్రభాకర్లు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సంఘం అధ్యక్షులు మనోహర్ రాజు, గోవిందరెడ్డి రమేష్, ఐల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, హనుమాన్ ప్రసాద్ టిప్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి గోపాల్ రావు పారిశ్రామికవేత్తలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ గొంతుకగా బీఆర్ఎస్ ఎంపీలు



### కల్లూరు రైతు భరోసా దీక్షలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి నామా వద్దిరాజు సంద్ర

**కల్లూరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** కెసిఆర్ అన్నదాతలకు అన్ని విధాల అండదండలుగా ఉండి రైతుబంధుగా పేరుగాంచి, రైతులను అన్ని విధాలా ఆదుకున్నారని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పిలుపుమేరకు శనివారం కల్లూరు లో జరిగిన రైతు భరోసా దీక్షలో నామ పాల్గొని మాట్లాడారు .బీఆర్ఎస్ పార్టీ మాత్రమే రైతు పక్షాన నిలబడి ఉందని అన్నారు. పార్లమెంట్లో తెలంగాణ వాణి బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలన వల్ల ప్రజలు తాగు, తాగు నీరు అందక నరక యాతన అనుభవిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సాగునీటిని ఇవ్వ లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయి తీవ్ర నష్టానికి గురయ్యారని చెప్పారు. ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, వారికి ఇస్తానన్న రూ. 500బోనస్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎంపీలు రైతులకు అండగా ఉండి తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని చెప్పారు. పార్లమెంట్లో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు నామా ఎంపీలను సమీకరించి కేంద్రంపై పెద్ద ఎత్తున కొట్లాడి ఆ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిన పోరాట పటిమ గల నాయకుడని కొనియాడారు నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంట్ కు పంపించాలని రవిచంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ నాయకులు పాలెపు రామారావు వెంకటేశ్వరరావు దొడ్డ శ్రీనివాసరావు ,వెంకట లాల్ ,కొత్తూరు ఉమామహేశ్వరరావు,చారి,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# వికసిత్ భారత్ తో అన్ని వర్గాల అభివృద్ధి

### నాదర్ గుల్ లో బీజేపి ఆవిర్భావ దినోత్సవం

**బాలాపూర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్ గుల్ శక్తి కేంద్ర ఇన్చార్జీ నిమ్మల రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ నం 271లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించి, ఏకత్మాత మానవతా సిద్ధాంతంతో ముందుకు సాగుతూ, సిద్ధాంతాలకు లోబడి పనిచేస్తుందని తెలిపారు. ఎంతో మంది వ్యక్తులు తమ జీవితాలను త్యాగం చేసిన ఫలితంగా నేడు దేశం ఎంతో గొప్పగా అభివృద్ధి చెందిందని అన్నారు. సుపరిపాలనను అందించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందిందని, దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చి దేశాన్నీ ఆర్థికంగా అభివృద్ధి పరిచారని అన్నారు. మళ్లీ కేంద్రంలో బీజేపీ రావడం తథ్యమని, ప్రధాని మోడీ వికసిత్ భారత్ లో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు తోట ప్రతాప్ రెడ్డి, బడంగ్ పేట కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర



నాయకులు ఏనుగు రాంరెడ్డి, సీనియర్ నాయకులు పి.లక్ష్మణ్, జనిగే రమేష్ యాదవ్, మర్రి అంజిరెడ్డి, మోతకాని పెద్దయ్య ముదిరాజ్, మంత్రి మహేష్, పాల్వాయి అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, తిరుపతి, గిరిరాజ్, అమరేందర్ రెడ్డి తోట అరవింద్ రెడ్డి, జనిగే నర్సింగ్ యాదవ్, జనిగే శ్రీశైలం మహేందర్, తోట యాదిరెడ్డి, పి.చంద్రశేఖర్, ధన్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం





- పోలవరం నుండి కైకలూరు వరకు బిజెపి కార్ల ర్యాలీ
- బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతా రామాంజనేయ చౌదరి

**పోలవరం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్ ను తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతోందని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా గత పది సంవత్సరాల బిజెపి పాలన సాగిందని బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. 44వ బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో పోలవరం నుండి కైకలూరు వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహించారు. శనివారం ఉదయం పట్టిసీమలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ తోపాటు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన బిజెపి నాయకులు, కార్యకర్తలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలవరంలో స్థానిక భాను థియేటర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన బిజెపి స్తూపం వద్ద పార్టీ జెండాను జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఆవిష్కరించగా బిజెపి నాయకులు, కార్యకర్తలతో భారీ కార్ల ర్యాలీనీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ దేశంలో బిజెపి అతిపెద్ద పార్టీ అని గత పది సంవత్సరాల్లో ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ ను అన్ని రంగాల్లో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. పోలవరం నుండి ప్రారంభమైన కార్ల ర్యాలీ కన్నాపురం, కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెంతోపాటు ఏలూరు మీదుగా కైకలూరు వరకు ర్యాలీ సాగింది. మార్గమధ్యలో మద్ది ఆంజనేయ స్వామి వారిని బిజెపి నేతల దర్శించుకున్నారు. పోలవరం,చింతల పూడి దెందులూరు ఏలూరు కైకలురు నియోజకవర్గల పరిధిలో ర్యాలీ నిర్వహించగా ఐదు ప్రాంతాల్లో బిజెపి జెండా స్తూపాన్ని ఆవిష్కరించారు. ఈ ర్యాలీలో బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, పార్లమెంటు కన్వీనర్ కృష్ణ ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, ఉంగుటూర్ నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య, చింతల పూడి నియోజకవర్గ కన్వీనర్ యేసుబాబు,ఏలూరు కన్వీనర్ గాది రాంబాబు, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు నడపన ధనభాస్కర్, నగటపాటి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కరిబండి నాగరాజు, పలువురు మండల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి చికిత్స కోసం కొడుకు భిక్షాటన

### నిరుపేద పట్ల ఔదార్యం చాటుకున్న డా.పుర్ణశాంతి



**బాలాపూర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** వరంగల్ కు చెందిన శివ అనే వ్యక్తి తన తల్లి పద్మ హార్ట్ సర్జరీ కొరకు రోడ్లపై తిరుగుతూ నిధుల సేకరణ చేస్తున్నాడు. నిధుల సేకరణలో భాగంగా శ్రీ సాయి శాంతి సహాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా యర్రం పూర్ణశాంతి గుప్తాను సహాయం కోరగా వెంటనే స్పందించి నగదు సహాయం చేసి తనకు తెలిసిన వారితో ఇప్పించి ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఇంకా నిరుపేదలు ఉన్నారని, అటువంటి వారిని ఆదుకొని, అక్కున చేర్చుకునే ఎన్జీఓ సంస్థలకు ఉందని అన్నారు. తన తల్లి ఆరోగ్యం కోసం రోడ్లపై తిరుగుతూ నిధులు సేకరణ చేస్తుండడం అతనికి తన తల్లిపై ఉన్న ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. ఇప్పటికే చికిత్స కోసం 15 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. ఉదారవాదులు ఎవరైనా సరే సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## తుక్కుగూడ సభకు పెద్దమడూరు కాంగ్రెస్ నేతలు



**దేవరుప్పుల, ఎప్రిల్ 6 (నిఘా న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించే జన జాతర భారీ బహిరంగ సభకు ఎమ్మెల్యే యశస్వి రెడ్డి నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల ఆదేశానుసారం పెద్దమడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు. మార్గమధ్యలో ఎమ్మెల్యే యశస్వి రెడ్డిని కలిసి వారితోపాటు బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే తో కలిసి బహిరంగ సభకు తరలి వెళ్ళిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గోడిశాల వేణు గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ ఆకవరం రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహ సీనియర్ నాయకులు మెండగుజ్జుల కుటుంబరావు నాయకపు శేఖర్ తదితరులు ఉన్నారు.

## సీనియర్ సిటీజన్స్ సర్వ సభ్య సమావేశం



**మేడిపల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ నందు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జె.లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిధిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కౌడే పోచయ్య పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.చంద్ర శేకర్, ఆనందరావు, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మా రెడ్డి, సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ, పంతులు బిక్షపహతి, కోశాధికారి జి.హరినాథ్, గేమ్స్ సెక్రటరీ కిరణ్ బాబు, సాంస్కృతిక కార్యదర్శి సూర్య నారాయణ్, కార్యనిర్వాహక కార్యదర్శి మనోహర్ రెడ్డి, సలహాదారు కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ది జీవీల్ తోనే సాధ్యం



**విశాఖపట్నం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే నిరంతరం ప్రజల్లో ఉండే జీవీఎల్ నరసింహారావుకు విశాఖ ఎంపీ సీట్ కేటాయించాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షులు రాజు గౌడ్ కోరారు. రాష్ట్రంలో ఎన్ ఏ డి కూటమి కారణం చూపి విశాఖ ఎంపీ సీట్ ను టిడిపికి ఇచ్చారు. ఇది అంతా స్వంత కుటుంబం లా వారికి నచ్చిన వారికి సీట్ ఇవ్వటం తో ప్రజల నాయకుడు ప్రజా సమస్యలు తెరుస్తూ ప్రజలతో ఉండే జీవీఎల్ కు సీట్ ఇవ్వకపోవటాన్ని తప్పు పట్టారు. ఇప్పటికైనా పెద్దలు జీవీఎల్ కి సీట్ ఇస్తే అఖండ విజయం అంధిస్తామని అన్నారు.

# పచ్చటి పొలాలు.. నోళ్లు తెరిచిన బీడు భూములైనాయి: ప్రతాప్ రెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ తెచ్చిన సాగునీటి కరువుతో పచ్చటి పొలాలు నోళ్లు తెరిచిన బీడు భూములైనాయని తెలంగాణ రాష్ట్ర మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బీఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎండిన పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిందన్నారు, అసత్యపు మాటలతో గద్దెనెక్కి పూటకో మాట మాట్లాడుతూ రైతులను తెలంగాణ ప్రజలను మహిళలను పట్టించుకోవడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ లలో పుష్కలంగా గోదావరి నీళ్లు ఉండేలా చేసింది మా ప్రభుత్వం కాదని అన్నారు, ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా కరీంనగర్ మెదక్ సిద్దిపేట జిల్లాలోని రైతుల పంటపొలాలకు సాగునీరును అందించిందన్నారు, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో



కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ ఎడారిగా మారే అవకాశం ఏర్పడిందన్నారు. దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న కరువును దృష్టిలో పెట్టుకొని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుల ముఖంలో సంతోషం ఉండేది అన్నారు. మండుటెండల్లో సైతం కాలువల ద్వారా ప్రాజెక్టుల చెక్ డాంల ద్వారా చెరువుల ద్వారా గోదావరి జలాలతో నీటిని నింపి ప్రతి ఎకరానికి సాగునీరు అందించిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన చూస్తుంటే తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారిగా మార్చేందుకు కంకణం కట్టుకుందన్నారు, రైతులకు కరెంటు సక్రమంగా లేక రైతులు పెట్టుబడి తెచ్చిన అప్పులతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కోళ్ల భూములు ముదిరాజ్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, అహ్మద్, సున్నం భాస్కర్,మహిపాల్ రెడ్డి,కనకసేన,వంగ శ్రీను,పాండు గౌడ్ ,పషం కనకయ్య, యాదగిరి, బాలరాజు, భూములు,నాగులు,నర్సింలు,గొల్ల కనకయ్య ,కొమ్ము స్వామి,ఎర్రగూల బాలయ్య,పల్లె బాబు, గుర్రాల రాజు రాకేష్ గౌడ్ ,దత్తు, ఎర్రోళ్ల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి సుపరిపాలన బీజేపి నినాదం



## మహేశ్వరం ఇంచార్జీ అందెల శ్రీరాములు

బాలాపూర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): దేశాభివృద్ధి, సుపరిపాలన, జాతీయవాదమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు అన్నారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తోందని, అందుకొరకే దేశ ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల నియోజకవర్గం నుండి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలవడం ఖాయమని, దేశంలో ఎన్డీఏ కు నాలుగు వందల సీట్లతో అధికారం దక్కించుకుంటుందని అన్నారు. ప్రపంచ పటంలో మన దేశాన్నీ అగ్ర స్థానంలో నిలబెట్టిన మోడీని చూసి ప్రతిపక్ష పార్టీల కూటమి ప్రధాన మంత్రి పేరు కూడా చెప్పే సాహసం కూడా చేయలేదని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జోరాల ప్రభాకర్, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, గుండె నాగార్జున, పన్నాల భార్గవ్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, స్వీకృత్ రెడ్డి, రావుల మల్లేష్, దొడ్డి శ్రీశైలం, గణేష్, గడ్డం జగన్, అరవింద్, భాను తేజ, బబ్లు, కమల్ కుమార్, బంద్యాల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాపులంతా జగన్ వైపే: ముత్తం శెట్టి

విశాఖపట్నం ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): అర్హతే ప్రామాణికంగా పార్టీ రహితంగా, సంక్షేమ ఫలాలు అందిస్తున్నది జగన్మోహనరెడ్డి అని విశాఖ వైస్సార్సీపీ అభ్యర్థి డా.బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. సింహాచలంలో శనివారం కాపు ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. అందరికీ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. సమస్య న్యాయమైనదైతే చెప్పాల్సిన అవసరం లేకుండానే హామీ ఇవ్వండి ఖచ్చితంగా పరిష్కరిద్దామని ఆమె సూచించారు . సింహాచలంలో పంచ గ్రామాల భూ సమస్య పై జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు. కాపులను రాజకీయంగా గుర్తించింది వైస్సార్సీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని భీమిలి ఎం ఎల్ ఏ, వైసీపీ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. విశాఖ బ్రాండ్ వాల్యూ ను పెంచుకోవాలంటే



జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వైసీపీ అధికారం లోకి రావాలన్నారు. ఎవరికైనా అందుబాటులో వుండే రెండు పీహెచ్డీ లు చేసిన ఉన్నత విద్యావంతురాలు ఝాన్సీలక్ష్మి ఎంపీ ఐతే మనందరికీ గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోకర్రి స్వామి, కోరెల శ్రీనివాస నాయుడు ఉత్తరాంధ్ర తూర్పు కాపు అధ్యక్షులు, లంక. మోహన్ రావు తోట రాజు ,మూర్తి, ఎన్ని. భాస్కర రావు, ఎర్ర. వరం రావు 98 వార్డ్ ఇంచార్జ్ వైస్సార్సీపీ,కర్రి. స్వామి, కార్పొరేట్ బ్యాంకు ప్రెసిడెంట్,మని శంకర్ నాయుడు మాజీ గ్రంధాలయ చైర్మన్,కోరాడ వెంకట రావుజడ్పీటీసీ ఆనందపురం, వెంకటరావు ఎంపీపీ ఆనందపురం, లంక సత్తిబాబు ,గెడలా మురళి కృష్ణ మధురవాడ సంగం అధ్యక్షులు, రెడ్డి వెంకట రమణ, ఆనందపురం లక్ష్మి,గంగాధర్ స్వామి, రామారావు ఎంపీటీసీ ఆనందపురం, రౌతు వెంకట రావు లంక సత్యనారాయణ వైస్సార్సీపీ మండల అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. బొత్స ఝాన్సీలక్ష్మి, అవంతి శ్రీనివాసరావు సమక్షంలో జన సేన పార్టీకి చెందిన కార్యకర్తలు వైస్సార్సీపీ పార్టీలో చేరారు.

## త్యాగానికి ప్రతీక రంజాన్

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చిలుకానగర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్): చిలుకా నగర్ డివిజన్ చిన్న మసిద్ లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు వైభవంగా జరుపుకోవాలని కోరుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

## డా.వెంకట స్వామికి ఉగాది పురస్కారం



విశాఖపట్నం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగ ఆచార్యులు డా.బూసి వెంకటస్వామి మద్రాస్ విశ్వవిద్యాలయ ఉగాది పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ డా. బూసి వెంకటస్వామి తెలుగు భాషా, సాహిత్యానికి చేస్తున్న సేవకు ప్రతిఫలంగా మద్రాస్ విశ్వవిద్యాలయం ఉగాది పురస్కారం అందుకోవటం అభినంద నీయమని, భవిష్యత్తులో వారు మరిన్ని అవార్డులు అందుకొని తెలుగు విభాగానికి,విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య యం జేమ్స్ స్టీవెన్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి, సానిటరీ అండ్ బ్యూటిఫికేషన్ డిపార్ట్ మెంట్ డీన్ డా.గోవాడ వీర్రాజు పాల్గొన్నారు.

## జాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): రాజేంద్రనగర్ శంషాబాద్ గండిపేట్ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ జనజాతర సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరని బాల రాజ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లను గెలుచుకో బోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలతో పాటు మరిన్ని పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను భూతద్దంలో పెట్టి చూపిస్తు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తప్పకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతుంది అన్నారు. కావున రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పారు.

## అడ్డగూడూరులో బిజెపి టిఫిన్ బైటక్



అడ్డగూడూరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): అడ్డగూడూరు 54, 58వబూత్ టిఫిన్ బైటక్ తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి అనంతరం బూత్. నాయకులు కార్యకర్తల నుద్దేశించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బూత్ లో 370 ఓట్లు సాధించేందుకు ప్రతీ ఓటర్ కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులకు మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి ఓటు భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం 40 రోజులు ప్రచారంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షుడు మరాఠీ కుమార్, ప్రధాన కార్యదర్శి కొత్తోజు నవీన్, జిల్లా మహిళా నాయకులు కూరాకుల అరుణ,మండల మహిళా నాయకులు ఆసర్ల మంజుల, బూత్ అధ్యక్షులు పూలపల్లి క్రిష్టా రెడ్డి. అనంతచారి, రంగయ్య, దశరథ, కవిత,సుహాసిని,ధన్ రెడ్డి, యాదగిరి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనజాతర సభకు అడ్డగూడూరు నేతలు



అడ్డగూడూరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండలంలోని అన్ని గ్రామాల నుండి శనివారం హైదరాబాదు తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు భారీ జన సమీకరణతో అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు విద్యార్థి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే ఆరోగ్యం

### నీలిమ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




ఘట్ కేసర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): పేద ప్రజలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందించనున్నట్లు నీలిమ హాస్పిటల్ సీఈవో సూర్యదేవర నీలిమ అన్నారు. మండల పరిధి వెంకటాపూర్ లోని నీలిమ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ప్రతిఒక్కరు ఆరోగ్య సూత్రలను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి రోజు వ్యాయాయం చేయాలని, అప్పుడే ఆరోగ్యం జాగ్రత్తగా ఉంటుందన్నారు. తమ ఆసుపత్రిలో మేరుగైన సేవలు అందిస్తున్నట్లు గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల వారికోసం మంచి వైద్యం తక్కువ ధరలో కార్పోరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలిమ ఆసుపత్రి సీఓఓ(చీఫ్ అపరేటింగ్ ఆఫీసర్) నీలిమ, వైద్యులు సురేందర్, గిరిధర్ రెడ్డి, ప్రతినిధులు చెన్నకేశ మల్లేష్, ఎడ్ల భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధర్మపురి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): నియోజకవర్గం ధర్మారం మండలంలోని రచ్చపల్లి గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో శని



వారం వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సెంటర్ ఇన్చార్జి తెలిపారు. మహిళా సంఘ సభ్యులు, వి.ఒ.లు,ఒ.బిలు,వి.ఒ.ఎ లు, వరిధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జి రైతులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి ఓటమి ఖాయం..?

## సీటు రాని వారి అలకలకు బలవుతున్న భరత్

విశాఖపట్నం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్): విశాఖ పార్లమెంట్ స్థానానికి కూటమి అభ్యర్థి మతుకుమిల్లి భరత్ మరోసారి ఓటమి చెందే పరిస్థితీ కనిపిస్తోంది. దీనికి కారణం కూటమిలో ఉన్న జనసేన, బీజేపీ నేతల మద్దతు కానరావడం లేదు. గత ఎన్నికల్లో పోటీ చేసిన భరత్ కేవలం టీడీపీ అబ్యర్ధి గానే పోటీ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఎప్పుడు వైసీపీని ఓడించడానికి జనసేన, టీడీపీ, బీజేపీ కలిసాయి. ఉమ్మడి అభ్యర్థిగా బరిలో దిగిన భరత్ ఇప్పుడు కూడా అదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. భరత్ గెలుపుకు ఎన్నో అడ్డంకులు వస్తున్నాయి. గీతం ప్రెసిడెంట్ గానే తెలుసు విశాఖ వాసులకు. కానీ ఇంతవరకు స్థానిక సమస్యల మీద అయన మాట కానీ, పోరాటం కానీ వినిపించలేదు. గీతం భూములు ఆక్రమణ పెద్ద దుమారమే విశాఖ లో రేపిన విషయం తెలిసిందే. ఈయనను గెలిపిస్తే అయన వ్యాపారాలే డెవలప్ చేసుకుంటారు తప్ప నగరానికి వొరిగేదే ఏమి ఉండదని నగర వాసుల అభిప్రాయం. గత ఎన్నికల్లో ఓటమి చెందిన తరువాత తన వ్యాపారం మీద ద్రుష్టి ఎక్కువుగా కేంద్రీకరించారు. తిరిగి ఎన్నికల సమయంలో కనిపిస్తున్నారు. కూటమిలో ఉన్న వ్యతిరేకత కూడా ఈసారి ఎన్నికల్లో ఓటమి చెందడానికి అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా మూడేళ్ళ క్రితమే రాజ్య సభ సభ్యుడు జీవీల్ నరసింహారావును బీజేపీ విశాఖకు పంపించింది. అప్పటినుంచి అయన విశాఖ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూనే ఉన్నారు. తరచూ ప్రజలతో మమైకమై ఉన్నారు. చివరి వరకు ఆయనే అభ్యర్థి అని అంతా అనుకున్నారు. కానీ కూటమి సీట్ల సర్దుబాటలో భాగంగా విశాఖ ఎంపీ స్థానం టీడీపీకి ఇచ్చారు. ఇది ఒక మైనస్ పాయింట్. బాలయ్య అల్లుడు భరత్ అన్న విషయం తెలిసిందే. చంద్రబాబు కూడా భరత్ విషయంలో గట్టిగానే పట్టుబట్టి మరి విశాఖ నుంచి బరిలో నిలబెట్టారు. దుమారం రేపుతున్న జీవీల్ వ్యాఖ్యలు. ఇదే విషయం ఇటీవల జీవీల్ నరసింహారావు




మాట్లాడుతూ బీజేపీకి ఎంతో పట్టు ఉన్న విశాఖ ఎంపీ సీటు పొత్తులో దక్కకుండా పోవడం బాధాకరం అని అన్నారు. ఒక కుటుంబం పట్టుదల వల్లనే విశాఖ ఎంపీ సీటు పోయిందని ఆయన సంచలన కామెంట్స్ చేశారు. విశాఖ ఎంపీ సీటు బీజేపీకి కాకుండా పోవడం వెనక పెద్ద కథ నడిచింది అని ఆయన అన్నారు. విశాఖలో బీజేపీ ఓటింగ్ కూడా బాగా పెరిగిందని బీజేపీకి స్ట్రాంగ్ సీటు అయిన విశాఖను ఇవ్వకుండా అనకాపల్లి అరకు సీట్లు ఇచ్చారని ఆయన అన్నారు. ఎన్నికల్లో గెలవడం ప్రజలకు సేవ చేయడానికి తప్ప వ్యాపారాలు చేయడానికి కాదని ఆయన సెటైర్లు వేశారు. తనకు విశాఖ సీటుని బీజేపీ అధినాయకత్వం మూడేళ్ల క్రితమే కేటాయించి తనను విశాఖకు పంపించిందని ఆయన అన్నారు. తాను గడచిన కాలమంతా విశాఖలో బీజేపీని పటిష్టం చేయడానికే ఉపయోగించాను అని అన్నారు. రాజకీయాల్లో సీట్ల కేటాయింపు కూడా వ్యాపారం అయిపోయిందని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిన పెద్ద ఎత్తున ధన ప్రభావం కనిపిస్తోందని ఆయన అన్నారు. దీని వల్ల చాలా మంది పోటీ చేయలేక పోతున్నారు అని అన్నారు. ఈయన మాటల బట్టి విశాఖ సీటు ఈయన నుంచి ఎలా చేజారి పోయిందో తెలిసింది. ఈ ప్రభావం కూడా శ్రీ భరత్ మీద పడుతుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్యాడర్ కూడా భరత్ కు అంతగా సపోర్ట్ చేయడం లేదు. వైసీపీ నుంచి బరిలో ఉన్న ఝాన్సీ మంచి ఫైట్ ఇవ్వనున్నారు. పార్టీకి అనుకూల వేవ్ కి తోడు స్థానిక లేడీ కావడం ఆమెకు ప్లస్ పాయింట్ అవుతుంది. విశాఖ సౌత్, నార్త్, ఈస్ట్, గాజువాక, పెందుర్తి లో వైసీపీ బలం బాగా ఉంది. బండారు సత్యనారాయణ తనకు సీట్ రాకపోవడంతో అయన అలకలో ఉన్నారు. పెందుర్తి లో టీడీపీ ఓట్లు క్రాస్ అయ్యే అవకాశం ఎక్కువుగా ఉన్నట్లు తెలుస్తోంది. విశాఖ సౌత్ వైసీపీ అభ్యర్థి వాసుపల్లి టీడీపీ నుంచి బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. గతంలో అయన తెదేపా నుంచి ఎమ్మెల్యే గా గెలిచి వైసీపీలోకి వెళ్లారు. ఇప్పుడు వైసీపీ నుంచి బరిలో నిలబడ్డారు. అక్కడ శ్రీ భరత్ కు ఓట్లు పడే అవకాశం పూర్తిగా లేవు. టీడీపీ క్యాడర్ అంతా అసంతృప్తిగా ఉన్నారు. గండి బాబ్జీ పైకి బాగానే ఉన్న ఆయన సీట్ రాలేదని నిరాశతో వైసీపీ కి అనుకూలంగా ఉంటున్నారని తెలిసింది. ఇదే అన్ని నియోజక వర్గాల్లో వ్యతిరేకత ఎక్కువగా కనిపిస్తోంది. విశాఖ తూర్పు లో పరిస్థితీ మారింది. వెలగపూడి గ్రాఫ్ బాగా తగ్గింది. ఇక్కడ ఎంవీవీ వైసీపీ నుంచి బరిలో ఉన్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన వీరు ఓట్లు చీలికలో కీలక పాత్ర ఉంటుంది అనడంలో సందేహం లేదు. జనసేన నాయకులు కార్యకర్తలు భరత్ గెలుపుకు సహకారం అందించడం లేదు. కాపు సామాజిక వర్గానికి చెందిన బొత్సా ఝాన్సీ కి అనుకూలంగా పనిచేస్తున్నారు. ఇక బీజేపీ లో కూడా జీవీఎల్ కు టికెట్ రాకపోవడంతో అయన మద్దతుదారులు వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నట్టు తెలిసింది. వీరి లెక్క ప్రకారం ఎంపీగా వైసీపీ అభ్యర్థి గెలిచినా కేంద్రంలో ఎన్డీయే కి మద్దతు ఉంటుంది.టీడీపీని గెలిపించడం వలన తమ బాధ కొంతయినా తీరుతుందని అభిప్రాయ పడున్నటు తెలిసింది. ప్రధానంగా క్యాడర్ బాగా వీక్ గా ఉంది. మరోసారి భరత్ ఓటమి ఖాయమని టీడీపీ శ్రేణులు చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా కూటమి వారు కలిసి క్యాడర్ ను ఏకతాటికి తెసుకువస్తే కానీ మార్పు రాదు.

# రైతు దీక్షలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల



**వలిగొండ, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** భువనగిరి పట్టణ కేంద్రంలో బాబు జగ్జీవరావు చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర తో పాటు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని నిరసన దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రైతుదీక్ష'లో పాల్గొన్న ఎర్రబెల్లి



**పాలకుర్తి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** తెలంగాణ రైతాంగం పట్ల ప్రభుత్వం అవలంభిస్తోన్న వ్యతిరేక విధానాలకు నిరసనగా పంటలకు సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణ మాఫీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుందని అంతే కాకుండా వరి పంటకు బోనస్ ఇవ్వకుండా, ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించకుండా రైతులను మోసం చేస్తోందని ఇందుకు నిరసనగా భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో 'రైతుదీక్షలు నిర్వహించారు. అందులో భాగంగానే పాలకుర్తి నియోజక వర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతుదీక్ష చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** హైకోర్టు ఉత్తర్వుల మేరకు శనివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామ సర్వే నం 234,235లో గల అక్రమ నిర్మాణములను (టైల్స్ గోడౌన్ లు) జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో జెసిబితో కూల్చివేశారు. గోడౌన్లకు చెందిన వారి అభ్యర్ధన మేరకు గోడౌన్స్ లోని సామాగ్రిని తరలించుటకు రెండు వారాల గడువు ఇచ్చామని తరువాత ఈ గోడౌన్లను పూర్తిగా తొలగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలను అన్నింటినీ గుర్తించి వారికి నోటీసులు ఇచ్చామని వాటిని త్వరలో కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ మండలం తహసిల్దార్, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ మరియు హయత్ నగర్ ఫైర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# వలిగొండలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**వలిగొండ, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బిజేపీ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇండ్ల ఆవరణలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. పార్టీ పిలుపుమేరకు బూతులలో నాయకులు కార్యకర్తలు టిఫిన్ బైటక్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థగతంగా పార్టీ నిర్మాణం గురించి వచ్చే లోకసభ ఎన్నికల్లో భువనగిరి నుండి బూర నర్సయ్య గౌడ్ ని ఏ విధంగా గెలిపించుకోవాలో ప్రణాళికలను రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భోళ్ళ సుదర్శన్, బందారపు లింగ స్వామి గౌడ్ రాచకొండ కృష్ణ కొప్పుల యాదిరెడ్డి, దంతూరి సత్తయ్య, కనతాల అశోక్ రెడ్డి,లోడే లింగస్వామి బందారపు రాములు,అప్పిషెట్టి సంతోష్, దయ్యాల వెంకటేష్ మందుల నాగరాజు రేగురి అమరేందర్ పిట్టల రాజు, తదితరులు పాల్గొన్నారు.



గాజువాక పరిధిలోని అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ జే.భారతి ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ శనివారం సన్మానించారు. అనంతరం అనకాపల్లి పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి ఎం ఎల్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో బుక్స్ ని డాక్టర్ జె. భారతి ఆవిష్కరించి ఆస్పత్రి స్టాఫ్ కి పంపిణీ చేశారు.

*–గాజువాక, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):*

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ

## నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



**కీసర, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి శనివారం మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ అనేక ఇతర రాజకీయ సమూహాలతో విలీనం అయిన తర్వాత, భారతీయ జనతా పార్టీని అధికారికంగా స్థాపించారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బీజేపీ నాయకుడు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం వ్యాప్తంగా కార్యకర్తలు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో నేడు బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. జాతీయవాదం, సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సిద్ధాంతాలతో మొదటి నుంచి ముందుకు సాగిన ఏకైక పార్టీ. ప్రధాని మోదీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దు, రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠలో విజయం సాధించామని కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. ఎన్డీయే 400 మార్కును దాటుతుందని, దానిని సాధించేందుకు పూర్తి బలంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలి. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తుందని దేశం తిరిగి ఎన్నుకుంటుందన్న విశ్వాసాన్ని కూడా ప్రధాని వ్యక్తం చేశారు. దశాబ్ద కాలం నాటి నేలను కట్టిపడేసేలా భాజపాను మరో దఫాగా ప్రజలు ఆశీర్వదించ బోతున్నారని బీజేపీ నేత, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మన భాజపా కార్యకర్తలందరికీ ప్రజల మధ్య పని చేస్తూ, ఎజెండాను వివరిస్తున్నందున వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైద్య కళాశాలలో ఉద్యోగాల భర్తీ

## ముగిసిన ఇంటర్వ్యూలు: సబ్ కలెక్టర్ రాహుల్ శర్మ




**వికారాబాద్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తు చేసుకున్న వారికి సబ్ కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన, జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులైన ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జనరల్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ రేయాన్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీధర్ సమక్షంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ (కాంట్రాక్ట్) ఒప్పంద పద్ధతి ప్రకారం 5 ప్రొఫెసర్,11 అసోసియేటెడ్ ప్రొఫెసర్, 6 అసిస్టెంట్ ప్రొఫెసర్స్, 21 సీనియర్ రెసిడెంట్ ఉద్యోగాల భర్తీకిగాను వాక్ ఇన్ ఇంటర్వ్యూ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. వైద్య కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యంగా విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వాక్ ఇన్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో అర్హులైన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పాల్గొన్నారు.

# మేరు సంఘం.. ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలకుర్తి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** శ్రీ సోమేశ్వర మేరు సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం పాలకుర్తి మండల మేరు భవనంలో మండల అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మేరు సంఘ సభ్యుల సమావేశంలో జనగామ జిల్లా మేరు సంఘం ఉగాది నూతన సంవత్సర (క్రోధి నామ సంవత్సర ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025) క్యాలెండర్, మేరు కుల దైవం శ్రీ శ్రీ శ్రీ జగిరి శంకర దాసమయ్య చిత్రపటాలను జిల్లా మేరు సంఘం అధ్యక్షులు రాపర్తి ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న ఆవిష్కరించి సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాపర్తి ప్రశాంత్ మాట్లాడుతూ మేరు కులస్తులు ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు సోమ సత్యం, జనగామ మేరు సంఘం టౌన్ అధ్యక్షులు రామగిరి శ్రావణ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు,మండల కోశాధికారి కీర్తి యాదగిరి మండల కార్యదర్శి గూడూరు లెనిన్, మాశెట్టి లక్ష్మీ నారాయణ గూడూరు రవి, కీర్తి కుమార్, కీర్తి శేఖర్ కీర్తి రవి, కీర్తి వెంకటయ్య, గట్ల నాగరాజు, పొడిశెట్టి ప్రభాకర్, సంగ వెంకటేశ్వర్లు, గూడూరు నిరంజన్, గూడూరు రమేష్, కీర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు సాధించిన మహనీయుడు బిటిఆర్

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న



**పాలకుర్తి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** కార్మిక వర్గానికి చట్టాలు హక్కులు సాధించిన మహనీయుడు కామ్రేడ్ బి టి రణదీవ్ అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీటీ రణదేవ్ 34 వర్ధంతిని పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ" భారతదేశ కార్మిక ఉద్యమంలో బీటీ రణదేవ్ కీలక పాత్ర పోషించారని. భారతదేశ కార్మిక వర్గానికి చట్టాలు హక్కులు సాధించిన మహనీయుడు అని కొనియాడారు. భారత పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేస్తుందని. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గ విముక్తి కోసం కార్మికులు సంఘటితంగా పోరాడాలని. తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సవరణలు చేస్తుందని విమర్శించారు. దీని ఫలితంగా కార్మికులు మరింత బానసత్వంలోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని 12 గంటలకు పెంచుతూ కార్మికులపై మరింత అదనపు పనిభారం మోపుతున్నారని కనీస వేతనాలు అమలు చేయడం లేదని. కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలతో పాటు సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా కార్మిక వర్గ సామాజిక సమస్యలపై బి టి ఆర్ స్ఫూర్తితో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, ఎండి మైబు, షేర్ సమ్మయ్య,బోడ యాకన్న, గాదపాక రాములు, చిక్కుడు పరమేష్, ఎండి గుంశ, ఎండి అబ్బాస్, ఈరెంటి నాగన్న, షేరు ఆంజనేయులు, షేర్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# దర్భ గూడెంలో వాలంటీర్ల రాజీనామా



**జీలుగుమిల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** జీలుగుమిల్లి మండలంలోని దర్భ గూడెం గ్రామ సచివాలయంలో 20 మంది సచివాలయ వార్డు వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా లేఖను శనివారం జీలుగుమిల్లి ఎంపీడీవో ఎం. మంగ తాయారు ఎంపిడిఓ కార్యాలయంలో అందించారు. వాలంటరీలు మాట్లాడుతూ 2019వ సంవత్సరం నుండి 2024 ఏప్రిల్ రెండో తేదీ వరకు దర్భ గూడెం సచివాలయ వాలంటీర్లుగా విధులు నిర్వహించామని మూడు నాలుగు 2024 తేదీ నుండి విధులకు ఎన్నికల నిమిత్తం ఎలక్షన్ కమిషన్ ఆదేశాల అనుసరిస్తూ విధులకు వాలంటీర్లను దూరంగా ఉంచడం ద్వారా కొవ్వాసు మౌనిక మనస్థాపం చెంది స్వచ్ఛందంగా వాలంటరీ విధులకు వాలంటరీలు చేస్తున్న సేవకు స్వచ్ఛందంగా తమ రాజీనామాను చేస్తున్నట్లు ఎంపీడీవోకి తెలిపారు ఈ రాజీనామాలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరుగుతుందని ఆమె అన్నారు.

# బాక్సింగ్ రింగ్ ఏర్పాటు చేస్తాం

## మరొకసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే వాసుపల్లి అభ్యర్థన



**విశాఖపట్నం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** బాక్సింగ్ క్రీడాకారులు కోరుకునే విధంగా మళ్లీ వచ్చే వైసీపీ ప్రభుత్వంలో కచ్చితంగా దక్షిణంలో బాక్సింగ్ రింగ్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఆశీలమెట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం న్యూ కిడ్ బాక్సింగ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు వాసుపల్లిని కలిసి మద్దతు తెలిపారు. దక్షిణంలో గెలిచినా కూడా ప్రజలతో ఉండి సమస్యల పరిష్కరించిన ఎమ్మెల్యే వాసుపల్లిని మళ్లీ గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గంటా నూకరాజు కార్యదర్శి నాగల సతీష్ కుమార్, అడ్వైజర్ ఎస్ వెంకటరమణ, వైసిపి నాయకుల రామానంద్ పాల్గొన్నారు.





మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విలేజ్ ప్రెసిడెంట్ కోరని శ్యామ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు.

*–రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):*

# బ్రైట్ బిగినింగ్ పాఠశాల వార్షికోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** విద్యార్థులను ఉత్తములుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అని మెరుగైన విద్యను అందించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.సర్కిల్ పరిధిలోని బుద్వేల్ శ్రీ కృష్ణ నగర్ కాలని లోని బ్రైట్ బిగినింగ్ స్కూల్ 2 వ సంవత్సరం అన్యువల్ సెలబ్రేషన్ వేడుకల్లో పాల్గొని ప్రిన్సిపల్ అనిత గ్రెస్ నరేష్ లతో కలిసి కేక్ కట్ చేసి వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు చక్కటి విద్యను బోధిస్తూ ఉన్నతమైన శిఖరాలకు ఎదిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం జాగృతి కన్వీనర్ రగడంపల్లి శ్రావణ్,రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి,రెవరెండ్, మన్నపాల్,బిఆర్ఎస్ నేతలు గుంటి బలరాం, డాక్టర్,కోరని రవీందర్, రవికిరణ్,చిన్న, అంతులు, సాయి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన సామ

## రాజేంద్రనగర్ లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** ఎంపీ రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,గెలుపునకు తన వంతుగా ఎనలేని కృషిచేసి పార్టీలో క్రియాశీలగా వ్యవహరించడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి అన్నారు. తన వ్యక్తిగత కారణాలవల్ల శనివారం సామ ఇంద్రపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.ఈ మేరకు ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.గత 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేశానని అనంతరం 2018 లో బిఆర్ఎస్ పార్టీలో చేరి ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేశానని చెప్పారు.తన వ్యక్తిగత కారణాలవల్ల నేడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందన్నారు. ఉప్పరపల్లి గ్రామ అభివృద్ధికి ఏ పార్టీ అయితే నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడుతుందో ఆ పార్టీలో చేరేందుకు గ్రామ ప్రజలు తన అనుచరులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.



## సముద్రంలో తగలబడిన బోటు

### కేజీహెచ్ లో మత్స్యకారులను పరామర్శించిన మేయర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** విశాఖ నడి సముద్రంలో బోటు తగల బడిపోయిన సంఘటనపై అన్ని వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనలో తొమ్మిది మంది మత్స్యకారులకు గాయాలు కాగా వారిని అధికారులు కేజీహెచ్ కు తరలించి వైద్యం చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి. వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు తదితరులు జాలర్లను పరామర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి



**దమ్మపేట, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా ఏ.కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన చీపు.బాలకృష్ణ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి అశ్వారావుపేట దగ్గరలోని ఒక కోళ్ళఫ్రం వద్ద పనిచేస్తున్నట్టు బాధితుడు వివరాలు వెల్లడించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలోని ఓ వివాహ వేడుకలో పాల్గొని తిరిగి వస్తుండగా ప్రయాణంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో ప్రమాదం చోటుచేసుకుందాని బాధితుడు పోలీసులకు తెలపాడు, బాధితుడు బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో భార్య చీపు. లక్ష్మి(30) కుమార్తెలు శరణ్య(8) శాన్విక(6)అక్కడిక్కడే మృతిచెందారు.

## నీళ్లపై అవగాహన లేకుండా ఉత్తమ్ మాటలు

### మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్6(నిఘా న్యూస్):** త్వరలో 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నా రంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనాన్ని రేపుతున్నాయి. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందంటూ మంత్రి అన్నారు. అయితే ఉత్తమ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పందించారు. ప్రజలను భ్రమల్లో పెట్టాలని 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారని అంటున్నారని మండిపడ్డారు. నీళ్లకు, ఎమ్మెల్యేల చేరికకు ఏం సంబంధమని మాజీ మంత్రి ప్రశ్నించారు. శనివారం పొన్నాల మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌కు గోదావరి జలాలపై అవగాహన లేదని ఉత్తమ్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే బాధ్యత లేకుండా పారిపోయింది ఎవరో తెలియదా? అని ప్రశ్నించారు. మంత్రుల మాటల్లో ఆవేశం, అవగాహన లోపం, అనుభవ రాహిత్యం ఉన్నాయన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లాకు, సొంత ఊరికి వచ్చే ప్రాజెక్టు గురించి ఏనాడైనా మాట్లాడారా అని నిలదీశారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద సమస్య ఉంటే... అన్నారం, సుందిళ్ల ద్వారా ఎల్లంపల్లికి ఎందుకు ఎత్తిపోయలేదని అడిగారు. అన్నారం, సుందిళ్ల లోని నాలుగు టీఎంసీలు ఎత్తిపోయకుండా కిందకు ఎందుకు కిందకు వదిలారని మాజీ మంత్రి నిలదీశారు. తప్పుడు సమాచారంతో నీచ రాజకీయాలకు పాల్పడిన వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తుపాకుల గూడెం ద్వారా 48 టీఎంసీలు దిగువకు వదిలారన్నారు. దేవాదుల మోటార్లు నడిపి నీటిని ఎందుకు ఎత్తిపోయలేదని పొన్నా లక్ష్మయ్య ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రశ్నించారు.

అన్నను సైడ్ చేసి..

# వదినతో మరిది కాపురం

### ఇద్దరు పిల్లలు పుట్టాక ఊహించని షాక్



**వరంగల్/నల్లబెల్లి ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** భర్తలో లోపం ఉండి పిల్లలు పుట్టక పోవడంతో మరిదితో కాపురం చేయించారు అత్తామామలు. దీంతో వారిద్దరికీ ఇద్దరు పిల్లలు పుట్టారు. ఆ తర్వాత కొన్నేళ్లకు ఆమెకు ఊహించని షాక్ ఇచ్చారు కుటుంబ సభ్యులు. తెలంగాణలోని వరంగల్ జిల్లాలో జరిగిన ఈ ఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నల్లబెల్లి మండలంలోని బజ్జుతండా శివారు చిన్నతండాకు చెందిన యువకు డికి ఎల్లాయగూడానికి చెందిన యువతి తో 2017లో పెద్దలు వివాహం చేశారు. అయితే నెలలు గడిచిపోతున్నా పిల్లలు కలగకపోవడంతో దంపతలు ఆస్పత్రికి వెళ్లారు. ఇద్దరికీ టెస్టులు చేసిన డాక్టర్లు భర్తలో లోపం ఉందని అతనికి పిల్లలు కలగరని క్లారిటీ ఇచ్చారు. దీంతో పిల్లలు లేకుండా దాంపత్య జీవితం తనకు అక్కర్లేదని పుట్టింటికి వెళ్లింది ఆమె.తమ కొడుకు గురించి కోడలు బయటకు అందరికీ చెబు తుంది అని భావించారో, ఏమో అత్తామామ మరిది కలిసి వాళ్ల ఇంటికి వెళ్లి పిల్లలు పుట్టేందుకు ఆస్పత్రిలో చూపిస్తామని చెప్పి మళ్లీ మెట్టినింటికి తీసుకొచ్చారు. ఇక్కడే అసలు ట్విస్ట్ భర్తతో ఎలాగూ పిల్లలు పుట్టరు కాబట్టి మరిదితో కాపురం చేయాలన్నారు. మన కుటుంబం పరువు బజారు పాలు కాకుండా చూడాలని వేడుకున్నారు. ఉన్న ఆస్తిపాస్తులు కూడా మనకే చెందుతాయని రకరకాల మాయమాటలు చెప్పి ఆమెను మరిదితో కాపురానికి ఒప్పించారు. ఇక వాళ్లు చెప్పినట్లుగా తతంగం అంతా జరి గింది. వదిన మరుదుల కాపురానికి ఫలి తంగా ఓ కుమారుడు, కుమార్తె జన్మించారు. అయితే ఇన్నాళ్లుగా ఇంట్లో చప్పుడు కాకుండా ఈ వ్యవహారం నడిచింది. అయితే ఇంట్లో కొద్ది రోజులుగా అభి ప్రాయ బేధాలు తలెత్తుతున్నాయి. ఈ గొడవల్లో భాగంగా పుట్టింటికి వెళ్లిపో వాలని ఆమెను టార్చర్ పెట్టారు. మధ్యలో ఒకసారి తనపై దాడి చేశారు. దీంతో తట్టుకోలేక పుట్టింటికి వెళ్లి పోయింది. ఈ సమయంలోనే వేరే అమ్మాయితో మరిదికి పెళ్లి చేయా లని ప్లాన్ చేశారు. ఎంగేజ్‌మెంట్ కూడా జరిగింది. ఈ విషయం తెలు సుకున్న మహిళ అత్తారింటికి వచ్చి నిలదీసింది. దీంతో అత్తింటివారు ఆమెను తిట్టి పంపించడంతో నల్ల బెల్లి పోలీసులను ఆశ్రయించింది. బాధిత రాలి కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అత్తింటివారిని విచారిస్తే అలాం టిదేం లేదంటున్నట్లు పోలీసులు చెప్పారు. కేసు విచారణలో భాగంగా అవసరమైతే పిల్లలకు డిఎన్ఏ టెస్టులు నిర్వహించేందుకు అనుమతులు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఇంత జరుగుతున్నా ఆమె భర్త ఏం చేస్తున్నాడు అన్నది అందరి మెదళ్లను తొలిచేస్తున్న ప్రశ్న.

# మానవాళి ముంగిట్లో పెను విపత్తు

### పర్యావరణాన్ని సంరక్షించడంలో జాగ్రత్తలు చేపట్టకపోతే ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి తప్పదు

### ప్రొఫెసర్ డా. ఎం రంగారావు



**మధిర, ఏప్రిల్ 6(నిఘా న్యూస్):** ప్రకృతి విపత్తు వాటి నిర్మూలనపై శ్రీనిధి డిగ్రీ కళాశాల విద్యార్థులకు సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రొఫెసర్ డాక్టర్ ఎం రంగారావు హెచ్ఓడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రకృతి విలయం రెండు రకాలుగా సంభవిస్తాయని ముఖ్యంగా మానవ తప్పిదాలు వలన ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అందులో ముఖ్యంగా తీవ్రమైనవి భూకంపాలు, సునామి, అగ్నిపర్వతం విస్పోటనం, తుఫాన్లు, రెండవ రకం కరువు కాటకాలు, పర్యావరణక్షీణత, పంటల తెగుళ్లు వలన భారీ నష్టం జరుగుతుందన్నారు. వీటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పర్యావరణాన్ని సంరక్షించడంలో జాగ్రత్తలు చేపట్టకపోతే భవిష్యత్తులో మరింత ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి,ప్లాస్టిక్ రహిత సమాజం, మొక్కల పెంపకం అడవుల పరిరక్షణలో శ్రద్ధ వహిస్తేనే మానవజాతి మనుగడకు ఎటువంటి ముప్పు ఉండదన్నారు. విపత్కర పరిస్థితిలో కమ్యూనికేషన్ లేని సమయంలో(ఆమెచ్చూర్ రేడియో వైర్లెస్) హామ్ ఫ్రీక్వెన్సీ ద్వారా సందేశాలు అత్యవసర స్వీయ శిక్షణ ప్రయోజనాల కోసం సందేశాలు వినియోగించు కోవచ్చునని తెలిపారు. ప్రకృతిని కాపాడటంలో మానవుడు స్వార్థం విడనాడి భవిష్యత్తు తరాలకు బాటలు వెయ్యాలని ఆయన సూచించారు. అనంతరం మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు మాట్లాడుతూ,ప్రకృతి విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అవకాశం ఇచ్చిన విద్యాసంస్థల చైర్మన్ అనిల్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత, ఎంఈఓ ప్రభాకర్, రిటైర్డ్ లెక్చరర్ సముద్రాల లక్ష్మీపతి, అధ్యాపకులు ఉమామహేశ్వరరావు, వెంకటనారాయణ, బుచ్చిబాబు, మదిర సేవాసమితి సభ్యులు పల్లపోతు ప్రసాదరావు, కోమటిడి శ్రీనివాసరావు, యర్రా లక్ష్మణ్, వేముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోసం...

# భర్త ఇంటి ముందు ధర్నా

### అదనపు కట్నం కోసం ఇంట్లోంచి గెంటేశారు



**ఘట్ కేసర్, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** అదనపు కట్నం తీసుకు రాలేదని ఇంట్లోకి రానీయటం లేదని ఓ యువతి భర్త ఇంటి ముందు ఆందోళనకు దిగింది. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ రైల్వే గేటు సమీపంలో నివాసం ఉంటున్న రామిడి ప్రతాపరెడ్డి, బుచ్చమ్మ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి సాఫ్టువేరు ఉద్యోగికి యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి కి చెందిన సురకంటి భూపాల్ రెడ్డి, బాలమణి కూతురు రాధికతో నవంబర్ 2020 లో వివాహం జరిగింది. వీరికి రెండు సంవత్సరాల కూతురు ఉంది. పెండ్లి సమయంలో అర ఎకరం భూమి, 40 తులాల బంగారు ఆభరణాలు, కిలో వెండి వస్తువులు, 10 లక్షల నగదు ఇచ్చి వివాహం జరిపించినట్లు తెలిపారు. గత సంవత్సర కాలంగా అదనపు కట్నం తీసుకు రమ్మని పంపించి అప్పటి నుండి ఇంట్లోకి రానివ్వటం లేదు. దీంతో పలు మార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించటంతో పాటు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశామన్నారు. పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడేందుకు నిరాకరించి హాజరు కాక పోగా భార్యనే వద్దంటుండడంతో న్యాయం కావాలని కోరుతూ బాధిత యువతి తల్లి తండ్రులతో కలిసి ఇంటి ముందు బైఠాయించి ధర్నా కు దిగింది. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని భీష్మించుకుని కూర్చుంది. భర్త విష్ణువర్ధన్ రెడ్డికి మరో యువతితో అక్రమ సంబంధం ఉన్న కారణంగానే నన్ను వదిలించు కునేందుకు యత్నిస్తున్నాడని ఆరోపించించింది. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరింది.

## ఏసీబీకి పట్టుబడిన మాదాపూర్ ఎస్సై




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారులు చాకచక్యంగా దాడులు నిర్వహించారు ఎస్ఐ రంజిత్ రూ.20 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు అలాగే రైటర్ విక్రమ్ కూడా ఏసీబీ విచారిస్తుంది. న్యాయం చేయాలి అంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుడి వద్ద లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఏఎస్ఐ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓ సెక్టర్ ఎస్సైగా పనిచేస్తూ రంజిత్ వద్దకు బాధితుడు ఇటీవల తనకు న్యాయం చేయాలంటూ వచ్చాడు. అయితే కొంత మొత్తంలో డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందని తెలిపారు. అప్పటికే కొంత మొత్తంలో డబ్బులు ముట్ట చెప్పిన బాధితుడు శనివారం మిగతా డబ్బులను ఎస్ఐ రంజిత్ సూచనల మేరకు రైటర్ విక్రంకు ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రంజిత్ రైటర్ విక్రమ్ ను ఏసీబి అధికారులు విచారిస్తున్నట్లు ఏసీబీ డిఎస్పి ఆనంద్ తెలిపారు.

## రెండు బైకులు ఢీ : ఒకరు మృతి



**ఎటపాక, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని నెల్లిపాక – చోడవరం గ్రామాల నడుమ విజయవాడ జగదల్పూర్) జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి త్రివ గాయాలయ్యాయి. వివరాల ప్రకారం ఎటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన మడవి కమ్మలకి అనారోగ్యం కారణంగా అతని కుమారుడు చందు భద్రాచలం ఆసుపత్రి తీసుకువెళ్లి తిరిగి ప్రయాణంలో ఒకే బైక్ పై వస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ములకలపల్లి మండలం ముకే మామిడి గ్రామానికి చెందిన పెట్టం రాజు నెల్లిపాక వైపు నుంచి భద్రాచలం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో నెల్లిపాక ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీనితో రాజు అక్కడికక్కడే మృతి చెందగా చందుకి త్రీవ గాయాలయ్యాయి. అతని తల్లికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను చికిత్సకు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఎటపాక పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## విద్యుత్త షాక్ తో లైన్ మెన్ మృతి



**పాలకుర్తి, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్ మెన్ కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఘటన పాలకుర్తి మండలం, వల్మిడి గ్రామంలో చోటు చేసుకుంది. పాలకుర్తి మండలం వల్మిడిలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్న తీగారం గ్రామానికి చెందిన జూనియర్ లైన్ మెన్ బైకాని శ్రీశైలం (26) శనివారం విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే వల్మీడి ముత్తారం గ్రామ శివారులో విద్యుత్ మరమ్మత్తు పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేసి ఎల్ సి తీసుకున్న జూనియర్ లైన్ మెన్ స్తంభం ఎక్కి మరమ్మత్తు పనులు చేస్తుండగా 11కేవీ విద్యుత్ వైరు తగిలి విద్యుత్ సరఫరా కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

# మే 10న అప్పన్న నిజరూప దర్శనం

### అప్పన్న చందన సమర్పణకు లక్ష విరాళం



**విశాఖపట్నం, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నృసింహస్వామి. ఆలయంలో మే 10న అప్పన్న నిజరూప దర్శనం అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే చందన సమర్పణకు సంబంధించి అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు దంపతులు శనివారం ఆలయ ఈవో సింగం శ్రీనివాస్ మూర్తిని కలిసి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దాతల సహకారంతోనే దేవాలయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయన్నారు. ఇటీవలే సింహగిరిపై చేపట్టిన శ్రీ నారసింహ మహా యజ్ఞం పూర్తి స్థాయిలో విజయవంతం కావడానికి దాతల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. చందన సమర్పణ కు ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తొలి విరాళం అంద చేయడం అభినందనీయం అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి యేటా చందన సమర్పణకు సంబంధించి తాను లక్ష చొప్పున విరాళంగా అందించడం జరుగుతుందన్నారు. అలాగే గతంలో దేవస్థానం అమలు చేసిన స్వర్ణ తులసీదళాలు, స్వర్ణ పుష్పార్చనకు సంబంధించిన పథకాలకు బంగారం కొనుగోలు కోసం విరాళం అందజేశానన్నారు. అన్న ప్రసాదానికి గతములో మూడు లక్షలు విరాళం అందజేసినట్లు చెప్పారు. కవచం కోసం 27 కేజీల ఇత్తడి, వివిధ సామాగ్రి ఇవ్వడం జరిగింది అన్నారు. రెండు పర్యాయాలు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా సేవలు అందించే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతము గా భావిస్తున్నట్లు శ్రీను బాబు చెప్పారు. సింహాచలం గ్రామంలో జన్మించిన వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయని, అటువంటి గ్రామంలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఆలయ స్థానాచార్యులు టీపీ రాజ గోపాల్, ఏఈవో ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత సిరి లొలికించె సింహాద్రి నాథుడు ను శ్రీను బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

# బాలికపై అత్యాచారం

### నిందితుడిని రిమాండుకు తరలించిన పోలీసులు



**తాండూరు, ఏప్రిల్ 6 (నిఘా న్యూస్):** మాయ మాటలతో బాలికను నమ్మిం చిన ఆటో డ్రైవర్ బెధిరించి అత్యాచా రానికి పాల్పడ్డ సంఘటన తాండూరు మండల పరిధిలో చోటుచేసుకుంది. విషయాన్ని ఎవరికి తెలియకుండా ఉండేందుకు వేసిన ప్లాన్ బెడిసి కొట్టింది. బాలిక తల్లి ఫిర్యాదుతో నింది తుడు జైలు పాలయ్యాడు. తాండూరు మండలంలో జరిగిన ఈ సంఘటనపై కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి ఓ ప్రకటనలో కేసు వివరాలను తెలిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(17) పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాస్తోంది. మండలంలోని ఐనెల్లి గ్రామానికి చెందిన బూడిద అంబేష్ తన ఆటోలో ప్రతి రోజు వస్తున్న బాలికతో సన్నిహితం పెంచుకున్నాడు. ఈనెల 4వ తేది గురువారం తాండూరు పట్టణంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్లో స్నేహితురాలి వివాహానికి వెళ్లిన విషయం తెలుసుకున్న అంబేష్ కూడా అదే వివాహానికి కావాలని వెళ్లాడు. బాలికను కలిసి ఇంటివద్ద దింపుతానని మాయ మాటలు చెప్పి తన ఆటోలో ఎక్కించుకున్నాడు. ఐనెల్లి గ్రామ శివారులోని తన పొలం వద్దకు తీసుకెళ్లాడు. బాలికను చంపుతానని బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు అంబేష్ ను అదుపులో తీసుకుని కేసు నమోదు చేసుకుని తాండూర్ రూరల్ సి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిందితుడికి రిమాండ్ కు తరలించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com